అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4, బొంబాయి-1, కలకత్తా-7.

Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 57

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

320677

కె.పి.ఆర్ గారి ఆయుర్వేది
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

శుక్రవారం 29-5-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

తెలంగాణా భూమ్యాదాయ గరిష్ఠ ప్రమాణంలో మార్పు

దక్షిణ ప్రాంత ఆహారమండలం రద్దు కాదు

కేంద్ర నిర్ణయం: ఈ ఏడాదికి మద్రాసుకు లక్షటన్నుల బియ్యం

న్యూఢిల్లీ, మే 27: దక్షిణ ప్రాంత బియ్యపు మండలాన్ని విడగొట్టడం, లేదా మద్రాసు రాష్ట్రాన్ని అందునుంచి వేరుచేయటం ప్రస్తుత పరిస్థితులలో యోగ్యంకాదని భారతప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మైసూరు, కేరళరాష్ట్రాలతో కూడిన ఈ దక్షిణప్రాంత బియ్యపుమండలం 1957 జులైలో ఏర్పాటు అయింది. మిగులు ప్రాంతాలనుంచి తిరుగు ప్రాంతాలకు ధాన్యంరవాణా సుగమంగా జరిగేలట్లు చేయటానికీ, ఆరోగ్యకరపు కొటాలను అరికట్టటానికి కేంద్రప్రభుత్వం ఈ బియ్యపు మండలాలను ఏర్పాటు చేసింది.

ధాన్యం మద్రాసునుంచి కేరళకు వెళ్ళిపోతోందిగాని, ఆంధ్రనుంచి మద్రాసుకు రావటంలేదనీ, అందుచేత మద్రాసు ఇబ్బందులపాలు కావలసి వస్తోందనీ కనుక ఈ మండలాన్ని విడగొట్టటంలేదా కనీసం అందునుంచి మద్రాసును వేరుచేయటం అవసరమనీ ఆ రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సూచించింది.

ఇదేదీ కుదరనిచో తమకు కేంద్రమే ఒక లక్షటన్నుల బియ్యం సరఫరా చేయాలనికూడా మద్రాసు కోరింది.

కేంద్రం మద్రాసు చేసిన చివరి సూచనను అంగీకరించింది.

దేవీఉపాసకుని అద్భుత శక్తి

శ్రీకాకుళం, మే 25: పట్టణంలో శ్రీ ఈమని లక్ష్మీనారాయణగారింట బసచేసిన, విశాఖపట్టణం దరి రెడ్డిపల్లి అగ్రహారం వాస్తవ్యుడు, 26 సంవత్సరాల యువకుడు నందకుమార్ శ్రీ రాజరాజేశ్వరీ ఉపాసనశక్తివల్ల వందలాది ప్రముఖ న్యాయవాదులు, వర్తకులు, ఉద్యోగుల ప్రశ్నలకు ఉచితంగా జవాబులు లభింపజేస్తున్నాడు.

నందకుమార్ను ప్రశ్నలు వేస్తూండగా తెల్ల కాగితముపై వ్రాసుకొంటాడు. ప్రశ్నలు వేసినవారికి ఒకచేత తెల్లకాగితము, ఇంకోచేత కలమును ధరింపజేసి కాగితము మడతలు పెట్టమని చెపుతాడు. అతడు దేవిని పిలిచి ప్రశ్ననునివేదింపగా మడిచిన కాగితములో జవాబులు వ్రాసియున్నవి!

ఇంతేగాక పోయిన బంగారు వస్తువులనియయంలోకూడా ఇతను చూపుతున్న శక్తి అపారము. వస్తువును కనిపింపజేస్తున్నాడు. పెద్దపెద్ద దేవీఉపాసకులు కూడా ఇతని అద్భుతవిద్యను ప్రశంసిస్తున్నారు.

రష్యన్ రాయబారి కార్యాలయ ఉద్యోగి సంసారం విచ్ఛిత్తి

కెప్టెన్ దిమిత్రియేవ్ భార్యకు బిడ్డకు బ్రిటన్‌లో ఆశ్రయం యిచ్చే యోచన

లండన్, మే 27: రష్యా రాయబారి కార్యాలయంలో నౌకాశాఖ సహాయోద్యోగిగా పనిచేస్తున్న కెప్టెన్ దిమిత్రియేవ్ భార్య, అయిదేళ్ళ బిడ్డతోసహా భర్తను వదిలిపెట్టి, పరారీఅయి తనకు, తనకుమార్తెకు రాజకీయఆశ్రయం యిప్పించవలసిందని బ్రిటిష్ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఈ విషయాన్నిగురించి తాము ఆలోచిస్తున్నట్లు దేశీయాంగశాఖవారు నేటిరాత్రి ప్రకటించారు.

ఈ కార్యాలయానికి సంబంధించిన రహస్య పోలీసుశాఖవారు దర్యాప్తు చేస్తున్నారు.

కెప్టెన్ అలెక్ సాండర్ దిమిత్రియేవ్ అనే యీ రష్యా ఉద్యోగి భార్యపేరు నినా దిమిత్రియేవ్. ఈమె వయస్సు 35 సంవత్సరాలు. కెప్టెన్ దిమిత్రియేవ్‌కు 38 ఏళ్లు. ఈయన, యిక్కడి రష్యా రాయబార కార్యాలయంలో నౌకాదళ విభాగానికి సహాయోద్యోగిగా పని చేస్తున్నారు.

శ్రీమతి దిమిత్రియేవ్, వీరి కూతురు లీనాలు, కెంటులో హాఖ్రుస్టువద్ద రష్యా రాయబార కార్యాలయానికి చెందిన విశ్రాంతి భవనంలో, కెప్టెన్ దిమిత్రియేవ్‌తో కలిసి, గత వారాంతం గడపాలని అనుకున్నారు. కెప్టెను, యింకో యిద్దరు రాయబార కార్యాలయోద్యోగులతో కలిసి క్రిందటి శనివారం నాడు యిక్కడి నుంచి హాఖ్రుస్టుకు బయలుదేరి వెళ్ళినట్లు తెలుస్తున్నది. తరువాత కొద్దిసేపటికి, శ్రీమతి దిమిత్రియేవ్, కూతురుతోకలిసి బయలుదేరి వెళ్ళారు. కాని హాఖ్రుస్టు చేరుకోలేదు.

ఈ తల్లీ కూతుళ్ళు ఇదివరకు ఇంగ్లీషు అంతబాగా మాట్లాడలేరని తెలుస్తున్నది. కెప్టెన్ దిమిత్రియేవ్, ఇటీవలనే కుటుంబంతో యిక్కడికి వచ్చారు. ఆయనకు సుస్థిరంగా ఉన్నట్లు నేను తెలియచ్చింది.

ఈ రష్యా రాయబార కార్యాలయ ఉద్యోగులు, ఈ సంఘటనపై వ్యాఖ్యానించటానికి నిరాకరించారు.

దరఖాస్తు

ఇంతకు ముందు యిక్కడ తప్పిపోయినట్లు ప్రకటించబడిన శ్రీమతి నినా దిమిత్రియేవ్ బ్రిటన్‌లో తనకు రాజకీయంగా రక్షణ యివ్వవలసిందిగా దరఖాస్తు పెట్టుకున్నదని, అమెరికాలో రష్యా కార్యాలయం నేటిరాత్రి ఒక ప్రకటన జేసింది.

ఈమె భర్త కెప్టెన్ దిమిత్రియేవ్, విమానంలో మాస్కోకు బయలుదేరి వెళ్ళిన తరువాత కొద్ది గంటలకు, యీ కార్యాలయ ప్రతినిధి ఒకరు యీ విషయాన్ని బయట పెట్టారు.

తనను, తన కూతురు లీనాను బ్రిటన్‌లో ఉండనీయవలసిందిగా శ్రీమతి దిమిత్రియేవ్ కోరిందని యీ ప్రతినిధి తెలియజేశారు.

ఈమె 'దరఖాస్తు పరిశీలనలోఉన్న' దన్నారు.

ప్రభుత్వ పరిశీలన: ముఖ్యమంత్రి ప్రకటన

1960 మార్చికి సంస్కరణలు అమలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 28: భూమిసంస్కరణలబిల్లుగూర్చి నియమించబడిన సెలెక్టుకమిటీ జూన్ చివరివారంలో సమావేశమవుతుంది. 1960 మార్చినాటికి బిల్లు శాసనం అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ పత్రికాప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఈ బిల్లునుగూర్చి ఇంకా యిల్లా చెప్పారు: "తెలంగాణాలో భూమి ఆదాయానికి ఏర్పాటు చేసిన గరిష్ఠ పరిమితి కొత్తగచేసిన శాసనంద్వారా మార్చకూడదని పార్లమెంటు సభ్యులు కొందరుకాంగ్రెసు అధ్యక్షునికి ఒకవిజ్ఞప్తిని ఇచ్చారు. అది ఎంతవరకు ఆచరణ సాధ్యమో ఇప్పుడు పరిశీస్తున్నాం. ఇక్కడ గరిష్ఠపరిమితి తక్కువ మొత్తానికి వున్నదీ అంటే మినహాయింపులు చాలా వున్నాయి. ఈ మినహాయింపులు పెట్టినందున చట్టంలో కొన్నిలోట్లు కనిపిస్తున్నాయి. అందువల్ల యీ లోపాలను సవరించడానికే ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో భూమ్యాదాయానికి ఒకే గరిష్ఠపరిమితి వుండాలని శ్రీ కళా వెంకట్రావుగారు రివిన్యూ మంత్రిగా వుండగా నిశ్చయమయినది. ఆ నిర్ణయాన్ని శాసనసభ కాంగ్రెసు పక్షంవారుకూడా ఆమోదించారు. మళ్ళీ ఆ నిర్ణయాన్ని మార్చాలంటే వారిని సంప్రదించకుండా వీలులేదు. భూమి సంస్కరణలబిల్లు నవంబరులో జరిగే శాసనసభ సమావేశంలో చర్చకు రావచ్చు.

పటాస్కార్ తీర్పు అమలు

"పటాస్కారు తీర్పునను సరించి మద్రాసు, ఆంధ్రరాష్ట్రాల సరిహద్దుల పునర్నిర్ణయానికి జులై 24 తేదీన ఆంధ్రప్రదేశ్ ఉభయసభలు సమావేశమవుతాయని" ముఖ్యమంత్రి చెప్పారు. జులై 31 లోపల ఈ బిల్లును రాష్ట్ర శాసనసభలో ఆమోదించవలసి వున్నదని అప్పుడు జరిగే సంయుక్త సమావేశానికి రాష్ట్రగవర్నరు ప్రారంభోత్సవం చేస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

జులై-ఆగస్టు సమావేశంలో జిల్లా పరిషత్తుల బిల్లు, పంచాయతీ, పురపాలక సంఘాలబిల్లులు, ఇంకా మరికొన్ని ఇతర బిల్లులు వచ్చేసమావేశంలో చర్చకు రాగలవన్నారు.

శాసనసభ్యుల అలవెన్సు

శాసనసభ్యుల అలవెన్సు జీతాలు పెంచేసమస్యను పరిశీలించడానికి నియమించబడిన శాసనసభ్యుల సంఘంవారు తమనివేదికను సమర్పించారని అది పరిశీలనలో వున్నదని ముఖ్యమంత్రి అన్నారు. జీతాలు పెంచడం సాధ్యంకాదనీ, దినభత్యాలు పెంచాలని వారు

(2 వ పేజీ చూడుడు)

నేపాల్‌కు తొలిసారి ప్రజా ప్రతినిధి ప్రభుత్వం

బి.పి. కొయిరాలా మంత్రివర్గ పదవీస్వీకారం

ఖాట్మాండూ, మే 27:— శ్రీ బి. పి. కొయిరాలా మంత్రివర్గం నేడు పదవీ స్వీకారం చేసింది.

నేపాల్‌లో ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధుల ప్రభుత్వం ఏర్పడటం ఇదే ప్రథమం.

1950 వరకూ నేపాల్ రాణాలవీలుబడిలోవుండేది. ఆ సంవత్సరం నేపాల్ కాంగ్రెసు తిరుగుబాటు చేయటంతో వారిపాలనం అంతరించింది. 1951 ఫిబ్రవరి 18-న నేపాల్ ప్రభువు త్రిభువన్ ప్రజాస్వామ్య పరిపాలనం ప్రకటించారు.

పిమ్మట కొలది రోజులకు నేపాలీ కాంగ్రెస్ వెనుకటి ప్రభుత్వానికి మద్దతుగా వుండినవారిలో కొందరిని కలుపుకొని మిశ్రమప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో శ్రీ బి. పి. కొయిరాలా అంతరంగిక వ్యవహారాల మంత్రి.

ఆ ప్రభుత్వం 8 మాసాలు మాత్రమే సాగింది. రాణాల మంగుదారులతో కాంగ్రెసువారు వేగలేకపోయారు. అందుచేత వారిని వదులుకొని శ్రీ ఎం. పి. కొయిరాలా నాయకత్వాన పూర్తి కాంగ్రెసు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ ఎం. పి. కొయిరాలా శ్రీ బి. పి. కొయిరాలా సోదరుడే. ఈ ప్రభుత్వం కొన్నాళ్ళు సాగిన తర్వాత అన్నదమ్ముల అభిప్రాయభేదాలవల్ల ఆ ప్రభుత్వం అంతరించింది. నేపాల్ రాజు సలహాదారులప్రభుత్వం ఏర్పాటు చేశారు.

ఇది జరగటానికి ముందే కాంగ్రెసు ప్రముఖులలో ఒకరైన డాక్టర్ కె. బి. సింగ్ కాంగ్రెసు నుంచి తప్పుకోవటం జరిగింది.

సలహాదారుల ప్రభుత్వం ఏర్పడిన తర్వాతి, శ్రీ ఎం. పి. కొయిరాలా కాంగ్రెసునుంచి చీలిపోయి, నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ పెట్టారు. అప్పుడు రాజు మళ్ళీ శ్రీ ఎం. పి. కొయిరాలాను ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. కొన్నాళ్లు తమ పార్టీ ప్రభుత్వమే సాగించిన తర్వాతి, కాంగ్రెసుప్రతిఘటన, ప్రాతికూల్యం ప్రబలం కావటంతో శ్రీఎం. పి. కొయిరాలా, నేపాలీ నేషనల్ కాంగ్రెస్, ప్రజా పరిషత్తుల ప్రతినిధులను కలుపుకొని మిశ్రమప్రభుత్వం ఏర్పాటు చేశారు. 1954 లో ఈ మిశ్రమ ప్రభుత్వం కూడా రాజీనామా చేయవలసి వచ్చింది.

రాజరికం మార్పు

ఆ రోజులలోనే రాజరికంలోకూడా మార్పు వచ్చింది. త్రిభువన్ దివంగతులయారు. మహేంద్ర రాజు అయారు. కొత్తలో మహేంద్ర మళ్ళీ ఎవరిచే తో మంత్రివర్గం ఏర్పాటు చేయించకుండా, సలహాదారుల సహాయంతో తామే పరిపాలన సాగించారు.

దరిమిలాను శ్రీ తనకా ప్రసాద్ ఆచార్యాను ప్రధానిగా నియమించి,

2 వ పేజీ చూడుడు)

రాజధాని అభివృద్ధికి రు 11 కోట్ల పథకం

హైదరాబాదు కార్పొరేషన్ చే తయారీ

హైదరాబాదు, మే 27:— రాజధాని అభివృద్ధికి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ 11 కోట్ల రూపాయల పథకం ఒకదానిని తయారుచేశారు.

తక్కువ ఆదాయవర్గాలవారికి గృహనిర్మాణం చీరాల అభివృద్ధి, సంక్షేమ కేంద్రాలు మాతా శిశుగృహాలు, గ్రంథాలయాలు, పార్కుల ఏర్పాటు, పార్కులు ఆటస్థలాల నిర్మాణం లాంటివి ఈ పథకంలో వున్నాయి.

ఈ పథకం అమలుకు కావలసిన నిధిని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంలనుండి అప్పులు, విరాళములగ సేకరించదలచారు. నగరపాలక మండలి ఈ పథకమును మే 30 తేదిన నిర్ణయించనున్నారు.

గృహనిర్మాణ కార్యక్రమంలో 4 గదుల ఇళ్లు 2 వేలు, 3 గదుల ఇళ్లు 1 వేలు రెండుగదులపట్టుఇళ్ళు 4 వేలు వున్నాయి. ఇందుకు మూడుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.

నగరంలోను, నగరశివార్లలోను చేరీలు పెరుగకుండా వుండేనిమిత్తం పదివేల కుటుంబాలు వుండటానికి వీలుగా బహుఅంతస్థుభవంతులను వివిధ ప్రాంతాలలో నిర్మించదలచారు. చేరీలలో వైద్య, విద్యాసౌకర్యాలకుకూడా ఈ పథకంలో ఏర్పాటు చేశారు.

50 మైళ్ళ పొడవు దుమ్ములేగని రోడ్లనిర్మాణానకు 40 లక్షలు, మురుగుకాలవల విస్తరణకు రెండుకోట్లు డిస్పోజల్ కార్యక్రమాభివృద్ధికి రు 24 లక్షలు, నీల్లాల నిమిత్తం రు 20 లక్షలు కూడా ఈ పథకంలో ఏర్పాటు చేశారు.

శాసన సభ్యుల దినభత్యం

రు 15 లు చేయాలని సిఫార్సు

హైదరాబాదు, మే 28: శాసన సభ్యుల జీతాలు పెంచడానికి ఇప్పుడున్న పరిస్థితులలో సాధ్యంకాదని హైదరాబాదులో ఖర్చులు హెచ్చుగనుక ఇప్పుడుఇస్తున్న దినభత్యం పండ్రెండున్నర రూపాయలకు అదనంగా మరో రెండున్నర మొత్తం పదిహేను రూపాయలు శాసన సభ్యులకు ఇవ్వవలెనని బ్రహ్మానందరెడ్డి సంఘం ప్రభుత్వానికి తమ నివేదికలో సూచించినది.

ఈ శాసనసభ్యులు సభ్యులుగావున్న ప్రభుత్వం నిర్మించిన ఇతర సంఘాల సమావేశానికి హాజరైనప్పుడు మొదటి తరగతి సంఘాలకుగాని, రెండోతరగతి సంఘాలకుగాని శాసన సభ్యులకు ఇచ్చే బత్తాలే ఇవ్వవలసిందిగా సూచించారు.

పంచాయతీ సమితి సమావేశాలకు మటుకు హాజరైనప్పుడు ఇతర సభ్యులతో పాటే భత్యం ఇవ్వాలని సూచించారు.

గెజిటెడు ఉద్యోగులకు వారి కుటుంబాలకు ఇస్తున్న వైద్యసౌకర్యాలు శాసన సభ్యులకు వారి కుటుంబాలకు వర్తింపచేయాలని శాసనసభ్యుల జీతాల సంఘంవారు ప్రభుత్వానికి సూచించారు.

జెనీవా చర్చల ధోరణి

నల్గురు విదేశాంగమంత్రులతో ఐసెన్‌హోవర్ మంతనాల ఏర్పాటు

వాషింగ్టన్, మే 27: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, రేపు ఉదయం అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులతో జెనీవా మంతనాలను గూర్చి సంప్రదించదలచుకున్నారు.

ఈ సమాలోచనలలో అమెరికా విదేశాంగమంత్రి శ్రీ హెర్టర్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ లాయిడ్, ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ మూర్విల్లీ, రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికోలు పాల్గొంటారు.

శ్రీ జాన్ ఫాస్టర్ డుల్లెస్ కర్మలకు వచ్చిన పెద్దలకు రేపు అమెరికా అధ్యక్షుడు విందుచేస్తారు. ఆ తర్వాత ఈ సభ జరుగుతుంది.

శ్రీ డల్లెస్ అపరకర్మలలో పాల్గొనేందుకుగాను బ్రిటిష్ ఫ్రెంచి విదేశాంగమంత్రులు వచ్చారు. రష్యా విదేశాంగ మంత్రి జనీవా నుంచి లండన్ మీదుగా, న్యూయార్కులో దిగి, అక్కడి నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్ చేరుకున్నారు.

విమానాశ్రయంలో విలేఖరులు శ్రీ గ్రోమికోను "మీరు అధ్యక్షుణ్ణి కలుసుకుంటారా అని అడిగా, నేను ఇప్పుడు ఏమీ చెప్పలేను" అని సమాధానం ఇచ్చారు.

"జనీవా సభలు జయప్రదం అవుతాయా అని అడిగా, ఈ విషయాన్ని గూర్చి గూడా ఇప్పుడు తాను ఏమీ చెప్పలేనని, అది జయప్రదం కావాలనే తామంతా అనుకుంటున్నామని శ్రీ గ్రోమికో చెప్పారు.

ఆయన ఇంకా ఈలా అన్నారు: అమెరికా మాజీ విదేశాంగ మంత్రి అపరకర్మలకు హాజరయ్యే నిమిత్తం నేను ఇక్కడికి వచ్చాను. శ్రీ డల్లెస్‌కు, తాకు దీర్ఘ పరిచయం వుంది. దాదాపు 15 సంవత్సరాల నుంచి ఒకరిని ఒకరు ఎరుగుదుము. మేమిద్దరమూ, అనేక అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొన్నాము. మా అభిప్రాయాలు తరుచు భేదిస్తూవుండేవి. అయినా, ఆయనగొప్పతనాన్ని, అంగీకరించకతప్పదు. ఆయన మహారాజకీయవేత్త.

బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ లాయిడ్ తాను ఈ అపరకర్మలకు రావలసిరావడం చాలా విచారకరంగా వున్నదన్నారు. శ్రీ డల్లెస్‌కు జోహార్లు అర్పించడానికి తాము వచ్చినట్లు ఫ్రెంచి విదేశాంగ మంత్రి తెలియజేశారు.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ హెర్టర్ మాట్లాడుతూ ఇట్లాఅన్నారు: "శాంతికోసం, ధర్మంకోసం శ్రీ డల్లెస్ నిరంతరపోరాటం సాగించారు. జెనీవాలో విదేశాంగమంత్రుల సమాలోచనలు ఒకమాదిరిగా సాగుతున్నాయి. అయితే ముందుముందు ఇవి బాగాసాగి, అధినాయక సమావేశానికి దారితీస్తాయనే నేను ఆశిస్తున్నాను."

శ్రీ డల్లెస్ అపరకర్మల్లో పాల్గొనడానికి పశ్చిమ జర్మనీ ప్రధానమంత్రి డా॥ కొన్రాడ్ అడెనోవర్ గూడా వచ్చారు. రాగానే ఆయన అమెరికా అధ్యక్షునితో మంతనాలు సాగించారు. అతర్వాతి పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, బెర్లిన్, జర్మనీలను గురించి, జనీవాలో ఏదో ఒప్పందం కుదురుతుందనే తనకు ఆశిగా వున్నదని ఆయన అన్నారు.

కోతులతో కొత్త రాకెట్ ప్రయోగం

కేప్ కానవేరల్, మే 28: అమెరికన్ అధికారులు నేడు ఇక్కడి అణ్వస్త్ర పరీక్షా కేంద్రంలో ఒక జ్యూపిటర్ రాకెటును ప్రయోగించారు. రాకెట్ అగ్రంలో రెండు సజీవమైన కోతులను ఉంచి దానిని అంతరిక్షంలోనికి విడిచారు.

రాకెట్‌లో ఉంచిన ఒక కోతికి 'ఏబుల్' అని పేరుపెట్టారు. దానిబరువు ఏడుపౌన్లు. దానికి ఒక టెలిగ్రాఫ్ 'కీ' ఇచ్చారు. ప్రయాణంలో ఆ 'కీ'నినొక్కి విడుస్తూ ఉంటుంది. గురుత్వాకర్షణ శక్తి ప్రభావం లేని తొమ్మిది నిమిషాల కాలంలో ఆకోతిలో వచ్చే మార్పులు తెలుసుకొనడానికి ఈఏర్పాటు చేశారు.

రెండవకోతి బరువు ఒకపౌను. దానికి 'చేకర్' అని పేరు పెట్టారు. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, వేడి, గుండెపనిచేసేవిధం, పోటు మున్నగునవి తెలుసుకొనడానికి అమర్చిన పరికరాలను దానికి కట్టారు.

ఈ ఖండాంతరవేధి రాకెట్ 1500 మైళ్ళదూరం 300 మైళ్ళ ఎత్తుకు హాయి కోతులు ఉంచిన అగ్రంతో సురక్షితంగా భూమికి తిరిగివచ్చే విధంగా దానిని ప్రయోగించారు.

దర్జాగాచేసిన దగా

కరాచీ, మే 27: దర్జాగావెళ్లి ఒక బ్యాంకువారిని దగా చేసినందుకు రాబ్సన్‌జాన్ అనేవానికి ఒక సైనిక న్యాయస్థానం పదేండ్లు కఠినశిక్ష విధించింది.

ఈ పెద్దమనిషి చేసిందేమిటంటే: మార్చి 3వ తేదీన సైనికోద్యోగులు ధరించే దిరుసువేసుకొని ఒక బ్యాంకులోకి వెళ్లాడు. "దొంగనోట్లూ, నాణాలూ ప్రచారంలోకి వచ్చినట్లు తెలిసింది. (సైనికశాసనం అమలుజరిపే అధికారి) ప్రధాన కార్యాలయంలో తనిఖీ చేస్తున్నాం. కాబట్టి మీ దగ్గరవున్న డబ్బు అంతా ఇట్లా ఇవ్వండి" అన్నాడు.

దరిమిలాను ఒక రోజులాగ ఈ డబ్బంతా ఒక చేముబుట్టలో పెట్టుకొని రోడ్డు పక్క కాలిదారిలో పడుకొని వుండగా జాన్‌ని పోలీసులు అరెస్టుచేశారు.

అప్పుడు అతడేమన్నాడో తెలుసా? "దర్జాగా చేశాకదూ!" అని!

లోకసభ సమావేశం:

న్యూఢిల్లీ, మే 27: ఆగస్టు 8 వ ప్రారంభం కానున్న లోక్‌సభ సమావేశం, ఆదివారాలపాటు జరుగుతుందని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో ముఖ్యంగా శాసన వ్యవహారాలను గురించి చర్చిస్తుంది. కంపెనీల చట్టానికి ప్రతిపాదించిన 211 క్లాజుల సవరణబిల్లు యిందులో చర్చకు వస్తుంది.

ఇంకా ముంద్రా వ్యవహారంలో కొందరు అధికారుల ప్రవర్తనపై బోస్ సంఘము, యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను సమర్పించిన నివేదికలు, అధికారభాషను గురించిన పార్లమెంటరీ సంఘం నివేదికలపై గూడా యీ సమావేశం చర్చ జరుగుతుంది.

గంటల పంచాంగం

వికారినామ సం॥ వైశాఖ బ॥ అష్టమి 1959 సం॥ మే 29 శుక్రవారం
కు॥ అష్టమి రా 2-5 తెల్లవారు రా 1-16 వర్జ్యం 7-39 ల 9-20 కు.
బ॥ నవమి మే 30 శనివారం
శు॥ నవమి రా 3-21 పూర్వాభాద్ర రా 3-9 వర్జ్యం 8-10 ల 9-53 కు.

ఆంధ్రపత్రిక

ఓడలేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబున కగు దా
వారులకు నవి పేయకునికి
వరయుణము పరమవరద వరముం కెల్లన్
(మహాధారతము)

వికారినామ సం॥ వైశాఖ బ॥ అష్టమి
శుక్రవారం

అల్జీరియా

జనరల్ డిగాలీ ఫ్రాన్సులో అధికారం చేపట్టినప్పుడు అల్జీరియాను ఫ్రాన్సులో విలీనం చెయ్యడం ఎంతమాత్రం తమ అభిమతం కాదని స్పష్టపరిచారు. అల్జీరియాలో వున్న ఫ్రెంచి వారు ఈ విలీనాన్ని గట్టిగా కోరుతున్నప్పటికీ, జనరల్ డిగాలీ వారిమాట పట్టించుకోవడం లేదని, అల్జీరియాకు ఏదో కొత్త ప్రతిపత్తి చేకూర్చబోతున్నారని చాలామంది భావించారు. కాని ఇది ఫ్రెంచి చరిత్రలో క్షుణ్ణంగా తెలిసినవారు ప్రకటించే భావం కాదని ఇప్పుడు తేలిపోతున్నది.

జనరల్ డిగాలీ ప్రభుత్వం ఇప్పుడు అల్జీరియాకు వేరే కరెన్సీ, వేరే బడ్జెట్ అనేవి లేకుండా చేయడానికి నిశ్చయం చేసుకున్నది. అంతేగాక అల్జీరియాకు ప్రత్యేకం ఒక శాసన సభకూడా వుండదని ఫ్రెంచి సమాచార మంత్రి ప్రకటిస్తున్నారు. ప్రజలు ఏమంటున్నారో కూడా పరిగణించకుండా అల్జీరియాలో చెల్లుబడి అవుతున్న ముస్లిం ధర్మశాస్త్రంలో సంస్కరణలు తెచ్చిపెట్టడానికి సైతం ఫ్రెంచి ప్రభుత్వం పూనుకుంటున్నది. ఈ పనులన్నీ ఒక నాగరికమైన దేశం అనాగరికమైన మరొక దేశానికి చేసిపెడుతున్నదని, అందువల్ల వీటిని చూసి ఏదో ఘోరం జరుగుతున్నట్లు అనుకోనఁసినపని లేదని అనే వారుకూడా చాలామంది వుండవచ్చు. కాని ఇప్పుడు ఫ్రాన్సు చేస్తున్న పనుల అంతరార్థం ఏమిటో గ్రహిస్తే గోవా విషయంలో శ్రీ సాలజార్ చేసిన పనులకు అల్జీరియాలో డిగాలీ చేస్తున్నపనులకు తేడా లేదని తేలిపోతుంది.

ప్రపంచంలోని అభ్యుదయ కాముకులు, స్వాతంత్ర్యప్రియులు అందరూ అల్జీరియాకు ఒక వ్యక్తిత్వం వున్నదని, దాన్ని ఫ్రాన్సు గుర్తించాలని అంటున్నారు. డిగాలీ నాయకత్వాన ఫ్రాన్సు తాను తలపెట్టిన ఈ పనులద్వారా అల్జీరియాకు ఏవిధమైన వ్యక్తిత్వం లేదని, అది ఫ్రాన్సులో ఒక భాగమని ప్రకటించడానికి పూనుకున్నది. ఇంతకుముందు వున్న ఫ్రెంచి ప్రభుత్వాలు చేయలేని ఈ పనిని డిగాలీ చెయ్యడానికి ఉద్యమించాడు. మూడవ నెపోలియన్‌తో డిగాలీని పోల్చేవారు కొందరు వున్నారు. ఆ నెపోలియన్‌కు డిగాలీకి ఏపోలిక వున్నా లేకపోయినా, ఒక సామ్యం మాత్రం కనిపిస్తున్నది. ఇద్దరూ పైకి ఒకతరహా మాటలు చెప్పి, లోపల వేరుతరహా పనులు చేసుకుపోవడంలో ఒక్కబడిలోనే చదువుకున్నారే మోననిపిస్తుంది.

అల్జీరియాలో ఫ్రెంచివారు నెలకొల్పుకున్న, నెలకొల్పుకుంటున్న పరిశ్రమలకు, ఫ్రాన్సులోని పరిశ్రమలకు చౌకగా కార్మికులు దొరకాలంటే ఇంతకన్నా ఫ్రెంచిపాలకులు చేయగల్గింది ఏమీ వుండదు. పైకి ఎవరు ఎన్ని ధర్మపన్నాలు చెప్పినా అల్జీరియాలో జరుగుతున్నది ఆర్థికమైన పోరాటం; ఫ్రాన్సు ప్రవేశపెడుతున్న ధర్మశాస్త్ర సంస్కరణలుకూడ ఇందులోభాగాలే. అసలుసమస్యను ఈదృష్ట్యా పరిశీలించినప్పుడు ఇంతవరకు ఫ్రాన్సులో అల్జీరియా విషయమై జరుగుతూ వచ్చిన రగడ అంతా సరిగా అర్థమవుతుంది. డా॥ ఫర్హాత్ అబ్బాస్ వేరే ప్రభుత్వాన్ని ఎందుకు పెట్టింది, అల్జీరియాకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఎందుకు కోరుతున్నదీ అప్పుడు చక్కగా అర్థమవుతుంది.

లెబనాన్ విమానంపై ఇజ్రేల్ కాల్పులు

ఫోటోపరికరాలు ఉన్నట్లు ప్రకటన

టెల్ అవీవ్, మే 27: ఇజ్రేలీ యుద్ధ విమానం ఒకటి, లెబనాన్ వైమానిక బలానికి చెందిన ఒక బాంబర్ విమానాన్ని హైఫా విమానాశ్రయంవద్ద క్రిందకుదింపిందని ఇజ్రేలీ సైనిక కార్యాలయం నేడొక ప్రకటనచేసింది.

లెబనాన్ విమానంలోగల అయిదుగురు సిబ్బందిని, విమానాన్నీకూడా నిర్బంధంలో ఉంచినట్లు యీ ప్రకటనలో ఉంది. ఈ బాంబర్ విమానంలో పైనుంచి ఫొటోతీసే సాధనసామగ్రి కనిపించిందని ఇజ్రేలీ సైనిక కార్యాలయం వెల్లడిచేసింది.

లెబనాన్ ప్రాయంమీదుగా ఎగురుతున్న ఒక లెబనాన్ విమానంపై ఇజ్రేలీ విమానాలు కాల్పులు జరిపి, ఆ విమానం ఇజ్రేల్‌లో దిగేలట్లు నిర్బంధించాయని లెబనాన్ రక్షణశాఖ ప్రకటించింది.

డాలర్ దిగుమతులపై నిర్బంధాలు

లండన్, మే 27: డాలర్ ప్రాంతం నుంచి జరిగే దిగుమతులపై, యింకా మిగిలి ఉన్న నిర్బంధాలలో చాలా వాటిని బ్రిటన్ రద్దుచేయనున్నదని, 'ఫైనాన్షియల్ టైమ్స్' గురువారం పత్రికలో ప్రకటించింది.

ఈ విషయంలో ప్రభుత్వ ప్రకటన త్వరలో వెలువడుతుందని గూడా యీ పత్రిక వ్రాసింది.

దీనినిగురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదీ ఆ వివరాలు యింకా తెలియలేదనీ అయితే, యిప్పుడికి యీ డాలర్ దిగుమతులను యితర ప్రాంతాల దిగుమతులతో సమాన భావాలో పరిగణించటంజరుగుతుందని భావిస్తున్నారు.

ఆంధ్రప్రభ యంత్రాల స్థాపనకు అనుమతి నిలుపుదల

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తరువు

హైదరాబాదు, మే 28: విజయవాడలో ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్ 148½ హార్సు పవరు ఎలెక్ట్రిక్ మోటారునూ, ఇతర యంత్రాలనూ, మళ్ళీ ఉత్తరువులు జారీ అయ్యేదాకా, నెలకొల్పడానికి వీలులేకుండా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పింగళి జగన్మోహన్ రెడ్డి ఇవాళ్ళి తాత్కాలిక ఉత్తరువులు ఇచ్చారు.

న్యాయమూర్తి ఇచ్చిన ఈ ఉత్తరువులను తంతివార్తాద్వారా విజయవాడ పురపాలక సంఘం కమిషనరుకూ ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజరు శ్రీ కె. సుబ్బయ్యకూ పంపించారు.

విజయవాడ పురపాలక సంఘ సభ్యుడు శ్రీ ఎస్. అప్పారావు పెట్టుకొన్న "రిట్" ఫలితంగా న్యాయమూర్తి ఈ ఉత్తరువులు ఇచ్చారు. విజయవాడలో ఆంధ్రప్రభ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతంగా ప్రకటించి, యంత్రాలు నెలకొల్పడానికి అనుమతి ఇస్తూ విజయవాడ పురపాలక సంఘం చేసిన తీర్మానం అమలులోకి రాకుండా "రిట్ ఆఫ్ సర్టిరారీ" జారీ చేయవలసిందిగా రిట్‌లో శ్రీ ఎస్. అప్పారావు కోరారు. పైన వివరించిన తీర్మానం ప్రకారం ఆంధ్రప్రభ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజరు పనులు జరిపించడానికి వీలులేకుండా "రిట్" జారీ చేయవలసినదిగా కూడా దరఖాస్తులో అభ్యర్థించారు. దరఖాస్తులో ఇట్లా ఉన్నది: మే 23 వ తేదీ విజయవాడ పురపాలక సంఘసమావేశంలో పరిశీలనాంశాల పట్టికను సభ్యులకు పంపించిన తీరు చట్ట విరుద్ధంగా ఉన్నది. ఈ తీర్మానాన్ని ఆమోదించడంలో నిరంకుశంగానూ, చట్ట విరుద్ధంగానూ, మామూలు అంశాలుకాక, ఇతర అంశాలు ఆధారంగానూ పురపాలక సంఘ సభ్యులలో ఎక్కువమంది వ్యవహరించారు. ఆ ప్రాంతంలో యంత్రాలను నెలకొల్పితే ఆ ఇరుకు పొరుగులోని ప్రజల ఆరోగ్యానికి చెరుపు కలుగుతుంది."

"పురపాలక సంఘం అవసర సమావేశం మే 22 న జరుగుతుందనీ నోటీసు మే 19 న నో లేదా ఓ రోజు ఆటో ఇటో నాకు వచ్చింది. రెండవ ప్రతివాది యంత్రాలను నెలకొల్పడానికి అనుమతిని మంజూరుచేసే అంశం కూడా ఆ సమావేశంలో పరిశీలించే అంశాలలో ఉన్నది. 148½ హార్సు పవర్ ఎలెక్ట్రిక్ మోటారును నెలకొల్పడం అవసరమని ఏప్రిల్ 24 న రెండవ ప్రతివాది పెట్టుకున్న దరఖాస్తులో ఉన్నది."

"అయితే మరి ఆ "ప్రెస్సు"లో ఎన్ని ప్రచురణలను ప్రచురిస్తారో వివరిందలేదు కనుక ఆ దరఖాస్తు లోపభూయిష్టంగా ఉన్నది. మరి ఇటువంటి ప్రెస్సును అక్కడ నెలకొల్పితే ఆ ఇరుకుపొరుగులోని ఇండ్లల్లో కాపురం ఉండేవారికి ఎంతఇబ్బంది కలుగుతుంది? ఎంతి "ధ్వని" పుట్టుకొస్తుందీ అనే అంశాలనుకూడా పురపాలక సంఘం పరిశీలించవలసి ఉంటుంది."

లైసెన్సుకోసం పెట్టిన దరఖాస్తులో అందుకు కట్టవలసిన ఫీజును చెల్లించలేదనికూడా పిటిషనరు పేర్కొన్నారు.

మునిసిపాలిటీల చట్టంలోని నిబంధనల ప్రకారం, ప్రత్యేకించి 250 (4) వ నిబంధన ప్రకారం, ఒక ఫాక్టరీగానీ వర్క్‌షాపుగానీ పెట్టుకోవేందుకు అనుమతికోసం దరఖాస్తు వచ్చినప్పుడు వాటి ప్లానుల గురించీ, చుట్టుపక్కల నివసించేవారికి వాటివల్ల కలగల 'గొడవ' (న్యూసెన్సు)ను గురించీ ఆ స్థలం తగినదేనా అనే దానిని గురించీ ఫాక్టరీల ఇన్‌స్పెక్టర్ అభిప్రాయ, ఆమోదాలను కౌన్సిలు పొందవలసివున్నదనీ, ఇటువంటి దరఖాస్తులు ఏవి వచ్చినా కౌన్సిలు వాటిని ముందు ఫాక్టరీ ఇన్‌స్పెక్టరుకు ఆమోదం కోసం పంపవలసి వున్నదనీ, ఈ సందర్భంలో 'ఆంధ్రప్రభ' ప్రయివేట్ లిమిటెడ్ మేనేజరు ఏకంగా ఫాక్టరీల ఛీఫ్ ఇన్‌స్పెక్టరుకే ముందుగా దరఖాస్తు పంపారనీ, మే 8 వ తేదీ ఉత్తరంద్వారా ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆ దరఖాస్తును తిరస్కరించాడనీ, అజెండాను పంపించేటప్పుడూ, కౌన్సిలు సమావేశాన్ని ఏర్పాటు చేసేటప్పుడు, ఈ దరఖాస్తు తిరస్కరింపబడినదన్న సంగతి సెక్రెటరీకు తెలుసుననీ, ఈ పరిస్థితులలో ఆయన ఈ అంశాన్ని అజెండాలో చేర్చి వుండవలసింది కాదని, అదీ కాకపోయినా కూడా ప్లానులకు ఇన్‌స్పెక్టరు ఆమోదం రానప్పుడు అవసర సమావేశం అజెండాలో ఈ అంశాన్ని ఆయన చేర్చి వుండరాదనీ పిటిషనరు తెలుపుకొన్నారు.

అజెండా పంపణీలో లోపం

చట్టం ప్రకారం అజెండాను సభ్యులకు పంపించవలసింది కమిషనరు అనీ, చైర్మన్ కాదనీ, కాని ఈ సందర్భంలో చైర్మన్ ఈ పనిచేశారనీ ఇది చట్టవిరుద్ధమైన చర్య అనీ, కమిషనరే అజెండాను పంపివుంటే ఈ తీర్మానం చేయటంలోగల సాధక బాధకాలను తెలుపుతూ ఒక 'నోట్'కూడా పంపి వుండేవారనీ, విషయం చర్చించటానికి, వోటు చేయటానికి సభ్యులకు అది మంచి అవకాశం ఇచ్చేదనీకూడా పిటిషనరు తెలిపారు.

ఈ పరిస్థితులలో ఈ తీర్మానం చేయటం మంచిదా అనే విషయాన్ని శ్రీ పి. వి. రాఘవయ్య అనే సభ్యుడు కౌన్సిల్ దృష్టికి తేగా చైర్మన్ దానిని తోసిపుచ్చారనీ, ఆ పైన ఆ సభ్యుడు, యంత్రాలు స్థాపించేందుకు అనుమతిని ఇవ్వాలని తీర్మానంలోగల భాగాన్ని తీసివేయవలసిందిగా ఒక సవరణ ప్రతిపాదించగా, అది వీగిపోయిందనీకూడా పిటిషనరు పేర్కొన్నారు.

ఇప్పుడు ఈ ప్రెస్సును తెచ్చిపెడుతున్న భవనాల ప్రక్కగా న్యూ ఇండియా హోటలు వుంది. ఈ యంత్రాల చప్పుళ్ళవల్ల, లెడ్డును కరిగే కర్మాగారం వల్ల, ఆ హోటల్లో వుండే జనాలకే గాక, గాంధీనగరం, హనుమాన్ పేట ప్రాంతాలకు చాలా అపకారం జరిగే ఎత్తువుంది. పైగా ఈ ప్రెస్సులో రాత్రిపూట పనులు ఎక్కువ జరుగుతాయి. యంత్రాలకోసం వాడే నీళ్ళు పోయేందుకు గూడా అక్కడ దారులు లేవు. అదీగాక ఈ తీర్మానం చెయ్యకముందు, అది పరిక్రమల ప్రాంతం అయి లేదు. ఇప్పుడు దాన్ని కొత్తగా అట్లా ప్రకటించబోతూ వున్నప్పుడు, ప్రజలకు అభ్యంతరాలేమన్నా వుంటాయేమో తెలుసుకోవాలి. ఇప్పుడు మునిసిపల్ కౌన్సిల్ అటువంటి పని చెయ్యలేదు.

పైగా మే 11 న పురపాలక సంఘాధ్యక్షులు, విజయవాడకు ఈ పత్రికను తీసుకువచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాన్ని విమర్శిస్తూ ఒక ప్రకటన గూడాచేసి వున్నారు. మే 12 న 18 మంది కౌన్సిలర్లు అటువంటి ప్రకటనే ఇంకో దాన్ని చేశారు. ఇప్పుడు వీరంతా ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు.

ఈ తీర్మానం మద్రాసుజిల్లా మునిసిపాలిటీల చట్టానికి పూర్తి విరుద్ధంగా వుంది. కాబట్టి కోర్టువారు ఆ తీర్మానం అమలును నిలుపు చేయవలసిందిగా అర్థిస్తున్నాను."

దరఖాస్తుదారుని తరపున శ్రీ పి. వి. చౌదరి, శ్రీమతి పి. వెంకాయమ్మ చౌదరిగార్లు వాదించారు.

కేరళ విద్యాచట్టం

త్రివేండ్రమ్, మే 28: కేరళ విద్యాచట్టంలో చాలా నిబంధనలను జూన్ 1 వ తేదినుంచి అమలుపరచుతూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వుజారీ చేసినది. ప్రభుత్వ పాఠశాలలలోను, ఎయిడెడ్ పాఠశాలలలోను ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన వివాదగ్రస్తమైన 11 వ నిబంధన కూడా ఆ తేదినుంచి అమలులోనికి వస్తుంది.

ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల ఉద్యోగ పరిస్థితులకు, నిర్బంధ ప్రాథమిక విద్యకు సంబంధించిన నిబంధనలను మాత్రం ఆ తేదినుంచి అమలు పరచలేదు.

అల్జీరియా ఫ్రాన్సుకుభుక్తం

పారిస్, మే 27: అల్జీరియా ఫ్రాన్సులో భాగమేఅని రుజువు చేసుకోడానికి వీలుగా ఫ్రెంచిప్రభుత్వం, ఆ అల్జీరియాను ఫ్రాన్సులో కలుపుకోడానికి ప్రయత్నం మొదలుపెట్టింది.

ఇందుకుగాను ముందుగా ఫ్రాన్సు, అల్జీరియా బడ్జెట్టులను కల్పివేయడానికి, కరెన్సీని కలిపివేయడానికి ఫ్రెంచి మంత్రిమండలి నిశ్చయించింది. అంతేగాక, అల్జీరియా ముస్లిం ధర్మశాస్త్రంలో సంస్కరణలు చెయ్యడానికికూడా నిర్ణయించింది.

అల్జీరియాలో రాజకీయపేత్తలంతా కోరుతున్నారు గనుక, ఇప్పుడు కొద్దిమాత్రంగా ఈ ఏర్పాట్లుజరిగాయి. జనరల్ డిగాల్ అల్జీరియాను ఇట్లా కల్పివేసుకు నేఆలోచన తనకు లేదనిఅంటూ వచ్చారు. అయినా, ఇప్పుడు ఈపనులు మొదలైనాయి.

తెలంగాణా గరిష్ఠ పరిమితి మార్పు

(1 వ పేజీ తరువాయి)

సూచించినానని, తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షు, ఉపాధ్యక్షుల జీతాల ఏర్పాటు బిల్లుతో శాసన సభ్యుల హెచ్చుభత్యాలబిల్లు కూడా చర్చకు రావచ్చునని ముఖ్య మంత్రి అన్నారు.

యస్.జి.ఓల సమస్య

తక్కువజీతాలు తీసుకునే ప్రభుత్వ వుద్యోగుల ఎడల ప్రభుత్వానికి సానుభూతి వున్నదని, వారి జీతాలు పెంచాలని ప్రభుత్వం అనుకుంటున్నదనీ కాని కొందరు వాళ్ళ నాయకుల సేవాళ్ళు చేసే ప్రసంగాలు కలతకు కారణంగా వున్నాయని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు బదులుగా చెప్పారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇట్లా అన్నారు: "అట్టి నాయకుల సేవారు చేసే ప్రసంగాలను ప్రభుత్వఉద్యోగుల లోనే చాలామంది హర్షించరని మేము భావిస్తున్నాం. రంగారెడ్డిగారి నివేదిక ఇంకా తయారుకాలేదు. అది అందాక ప్రభుత్వం దాన్ని పరిశీలించి నిర్ణయం చెయవలసివుంటుంది.

ఆహారధాన్యాల పంపకానికి ఏర్పాటు చేసిన దక్షిణమండలాన్ని అదితృప్తికరంగా పనిచేయడం లేదనీ రద్దు చేయాలనీ కేంద్రప్రభుత్వాన్ని మద్రాసుతో పాటు ఆంధ్రప్రభుత్వం కూడా కోరిందనీ కాని దాన్ని వారు తిరస్కరించారనీ ముఖ్యమంత్రి చెప్పారు. లోటుప్రాంతాలకు సరఫరా చేయడానికి రాష్ట్రంలోని అవసరాల నిమిత్తం ఒక లక్షటన్నులవరకు రాష్ట్రప్రభుత్వమే సేకరిస్తుందని చెప్పగా కేంద్రప్రభుత్వం దానికి అంగీకరించలేదనీ, కేంద్రం సేకరించిన నిలవలలోంచే ఆ లక్షటన్నులు రాష్ట్రప్రభుత్వానికి ఇస్తామని అన్నారనీ ముఖ్యమంత్రి తెలియజేశారు. పెద్దనగరాల్లో సహకార సంఘాలద్వారాను, నిర్ణీత ధరలకు విక్రయించే వర్తకులద్వారాను ప్రజలకు ఈ సరుకు విడుదల చేయడం వల్ల హెచ్చుధరలు తగ్గగలవని ఆశిస్తున్నామని చెప్పారు.

హరిజన హాస్టళ్లు

సరిగ్గా నిర్వహించబడని హరిజన వసతి గృహాలను ప్రభుత్వం తీసుకోవలచిందనీ, అందుకు హరిజన నాయకులు కూడా అంగీకరించారని, ఏది సక్రమంగా నిర్వహింపబడే వసతిగృహం అన్న ప్రశ్నపైన నేచిక్కంతావస్తోందనీ ముఖ్యమంత్రి అన్నారు. నెలకు వందరూపాయలు పైబడి జీతంవచ్చే హరిజనుల పిల్లలకు ఉపకార వేతనం ఇవ్వకూడదని ప్రభుత్వ వుద్దేశ్యం వున్నదనీ ఉపకారవేతనాల నిమిత్తం కేటాయించిన డబ్బులో మిగులు వుంటే అప్పుడు వారి సంగతికూడా ఆలోచించటానికి తమకు అభ్యంతరంలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

పలంలో నిమిత్తం లేకుండా పేదరికంలోవున్న విద్యార్థులకు ఉపకార వేతనాల నిమిత్తం ఈ సాలుకు కేటాయించింది చాలా స్వల్పమొత్తమని తమకు తెలుసునని వచ్చేఏడాది మొత్తం ఇంకా హెచ్చించగలమనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

మంత్రివర్గ విస్తరణ

మంత్రివర్గ విస్తరణగూర్చి ఇప్పుడు కొత్తగా చెప్పవలసింది ఏమీ లేదనీ ముఖ్యమంత్రి అన్నారు. (అదివరకు ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో ఈ విషయమై ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆరు మాసాలవరకు విస్తరణ వుండదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.)

నేపాలులో ప్రజాప్రభుత్వం

(1 వ పేజీ తరువాయి)

తాము చేర్కొన్నవారి కొందరితో సహా కొత్తప్రభుత్వం ఒకటి ఏర్పడేటట్లు చేశారు.

ఈ ప్రభుత్వం ఏర్పడ్డ ఏలుబడి సాగించి రాజీనామా ఇచ్చింది. అప్పుడు యునైటెడ్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడైన డా॥ కె. ఐ. సింగ్ ప్రభుత్వం వచ్చింది. అది సరిగ్గా 110 రోజులు అధికారంలో వుండగలిగింది.

ఆ ప్రభుత్వం అంతరించటంతో, నిరుడుమే మాసంలో రాజు మహేంద్ర ప్రధానమంత్రి ఎవ్వరూ లేకుండా, ఒక మంత్రి మండలిని ఏర్పాటుచేసే, దేశంలో ఎన్నికలు జరిపే బాధ్యతను దానికి అప్పగించారు. ఈ మండలిలో నేపాలీ కాంగ్రెస్, నేపాలీ నేషనల్ కాంగ్రెస్, ప్రజాపరిషత్తు, గూర్ఖా పరిషత్తుల ప్రతినిధులు వున్నారు.

ఎన్నికలలో నేపాలీ కాంగ్రెస్ పెద్ద మెజారిటీ సంపాదించింది. ప్రతినిధిసభ 109 స్థానాలలో 74 ఈ పార్టీకి లభించాయి.

ఈ పార్టీ నాయకుడుగానే శ్రీ బి. పి. కొయిరాలా నేడు కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచి, ప్రభుత్వం చేపట్టారు.

రాజు మహేంద్ర నేడు దర్బారులో పాత మంత్రిమండలిని రద్దుచేసినట్లు, శ్రీ బి. పి. కొయిరాలాను ప్రధానిగా నియమించినట్లూ ప్రకటించారు.

ఈ కొత్త ప్రభుత్వం రాజ్యాంగాభియాలను పూర్తిగా అమలుపరిచి, ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానానికి పునాదులు వేయాలనీ, ప్రజల జీవన ప్రమాణాన్ని పెంపొందించాలనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మంత్రివర్గంలో ప్రధాని కాక మరి 7 గురు మంత్రులూ, 10 మంది ఉపమంత్రులూ వున్నారు.

డల్లెస్ అంత్యక్రియలు

ఐక్ ప్రభృతుల జోహార్లు

వాషింగ్టన్, మే27: జాన్‌ఫాస్టర్ డల్లెస్సుకు అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, యింకా అనేకమంది విదేశీ ప్రముఖులు నేడు జోహార్లు అర్పించారు.

డల్లెస్ అంత్యక్రియలకు హాజరయ్యేనిమిత్తం, దాదాపు 3 వేలమంది అమెరికా ప్రముఖులు యిక్కడి నేషనల్ కేథీడ్రల్‌కు చేరుకున్నారు.

అంతిటి బ్రహ్మాండమైన కేథీడ్రల్ భవనం యావత్తూ దాదాపు భర్తీఅయింది. ఇందులో అనేక స్థానాలను కాంగ్రెసువారికి, సెనేటర్లకు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు రాష్ట్ర గవర్నర్లకు పనికొచ్చే కార్యాలయాలకు, విదేశాంగశాఖ అధికారులకు ప్రత్యేకించారు.

ముందు స్థానాలను, అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు, శ్రీమతి డల్లెస్‌కు, డల్లెస్ కుటుంబీకులకు కేటాయించారు.

డల్లెస్ అంత్యక్రియలకు హాజరయ్యేనిమిత్తం యిక్కడికి వచ్చిన ప్రభుత్వాధినేతలకు, విదేశాంగ మంత్రులకు, వాషింగ్టన్‌లోని 86 విదేశీ రాయబార వర్గాల ప్రతినిధులకు, యింగులోని ఒక విభాగం విభాగం యిచ్చివేశారు.

మతాధికారుల తతంగం పూర్తి అయిన పిమ్మట, ఉత్తరక్రియలు సైనిక మర్యాదలు ఘనంగా జరిగాయి. తరువాత, డల్లెస్ భౌతిక దేహాన్ని ఆర్లింగ్టన్ జాతీయసమాధి స్థలంవద్ద, ఒక అజ్ఞాత సైనికుని సమాధి సమీపంలో ఖననం చేశారు.

దలైలామా దర్శనం

మసూరీ, మే 27: దలైలామా నేడు 2500 మందికి దర్శనం ఇచ్చారు.

సాహిత్య నాటక పరిషత్తుల పద్ధతిలో వేదపరిషత్తు

ఏర్పాటుచెయ్యాలని పేదూరుసభలో విజ్ఞప్తి

అమలాపురం, మే 26: ఇక్కడికి అయిదు మైళ్ళ దూరంలోని పేరూరు గ్రామంలో డి. ఎస్. చెట్టి, డి.వి.రెడ్డి హిందూ హైస్కూలు నూతన భవనాలకు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు నిన్న ప్రారంభోత్సవం చేశారు. సాహిత్యనాటక పరిషత్తుల మాదిరిగానే వేదపరిషత్తును కూడా యేర్పాటుచేస్తే బాగుంటుందని ఆ సభలో శ్రీయుతులు జె. వి. బి. రామర్సు, ఎన్. రామభద్రరాజుగారలు సూచించారు.

శ్రీ పెద్దాపు రామచంద్రరావు పతాకోత్సవం జరిపారు.

సభకు శాసనసభ్యుడు శ్రీఎన్. రామభద్రరాజు అధ్యక్షతతో వహించారు. పేరూరు జమీందారు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు స్వాగతోపన్యాసం సభ జరిగింది. శ్రీ ఎస్. వి. స్వామి హరిజన ప్రబోధ గీతాలు చదివారు. హరిజనుల అభ్యున్నతికి కాంగ్రెసు ప్రభుత్వాలు చేస్తున్న కృషిని శ్రీ ఉండ్రు సుబ్బారావు వివరించారు. కాంగ్రెసు చేసిన సహాయానికి కృతజ్ఞతగా కాంగ్రెసు అభ్యర్థిని హరిజనులు గెలిపించాలన్నారు. బాబూజీ నాయకత్వాన హరిజనుల అభ్యున్నతికి కాంగ్రెసు వారుచేసిన కృషిని ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వివరించారు. కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించవలసినదిగా హరిజనులకు విజ్ఞప్తి చేశారు. మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కోదూరు సుబ్బారాయుడు వందన సమర్పణ చేశారు.

నియోజకవర్గంలోని పేరవరం, రాజవరం, ఆత్రేయపురం, అవిడి, గోపాలపురం, కొత్తపేట, అంతర్వేదిపాలెం గ్రామాలలో జరిగిన సభలలో కూడా శ్రీమూర్తి ప్రసంగించారు.

హరిజనులు కాంగ్రెస్‌ను గెలిపించాలి

కొత్తపేట ఉపఎన్నిక

శ్రీ బి. ఎస్. మూర్తి విజ్ఞప్తి

కొత్తపేట, మే 26: కొత్తపేట ఉపఎన్నిక ప్రచారం సందర్భంలో కేంద్రప్రభుత్వ సమాజాభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి ఈ నెల 24 నుంచి ఈ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. 24 వ తేదీన వెలిచేరు గ్రామంలో శాసనమండలి సభ్యుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు స్వాగతిత సభ జరిగింది. శ్రీ ఎస్. వి. స్వామి హరిజన ప్రబోధ గీతాలు చదివారు. హరిజనుల అభ్యున్నతికి కాంగ్రెసు ప్రభుత్వాలు చేస్తున్న కృషిని శ్రీ ఉండ్రు సుబ్బారావు వివరించారు. కాంగ్రెసు చేసిన సహాయానికి కృతజ్ఞతగా కాంగ్రెసు అభ్యర్థిని హరిజనులు గెలిపించాలన్నారు. బాబూజీ నాయకత్వాన హరిజనుల అభ్యున్నతికి కాంగ్రెసు వారుచేసిన కృషిని ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వివరించారు. కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించవలసినదిగా హరిజనులకు విజ్ఞప్తి చేశారు. మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కోదూరు సుబ్బారాయుడు వందన సమర్పణ చేశారు.

నియోజకవర్గంలోని పేరవరం, రాజవరం, ఆత్రేయపురం, అవిడి, గోపాలపురం, కొత్తపేట, అంతర్వేదిపాలెం గ్రామాలలో జరిగిన సభలలో కూడా శ్రీమూర్తి ప్రసంగించారు.

సాంఘిక సేవా కార్యకర్తల విజ్ఞప్తి

హరిజన విద్యార్థి వసతి గృహాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న కార్యక్రమాన్ని ప్రస్తుతానికి నిలిపి వేయవలసినదిగా కోరుతూ శ్రీయుతులు జి. కృపాలిని, మోకా మీరయ్య గారల నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవా కార్యకర్తల రాయబార వర్గం శ్రీ బి. ఎస్. మూర్తికి ఒక విజ్ఞప్తిని సమర్పించారు. రాష్ట్రస్థాయిలో ఒక సలహాసంఘాన్ని ఏర్పాటు చేసి ఆ సంఘం సూచనల ప్రకారం విద్యార్థి వసతిగృహాలను నిర్వహించ వలసినదిగా సూచించారు. సలహా సంఘం సూచనల మేరకు సంతృప్తికరంగా నడపని విద్యార్థి వసతి గృహాలకు ధనసహాయం నిలిపివేస్తే బాగుంటుందన్నారు.

ఈ రాయబారవర్గం రాష్ట్రమంత్రి శ్రీ పట్టాభిరామారావుతో కూడా సమాలోచనలు జరిపారు.

విద్యార్థి వసతిగృహాల నిర్వహణవిషయంలో ప్రభుత్వం ఇంకొక నిర్ణయానికిరాలేదనీ, ఈవిషయమైమంత్రిమండలితో సంప్రదింపులు జరుపుతామనీ రాష్ట్ర సంక్షేమ మంత్రి శ్రీ పట్టాభిరామారావు చెప్పారు.

తాలూకా హరిజన మహాసభ

శ్రీ ఉండ్రు సుబ్బారావు అధ్యక్షతన కొత్తపేట తాలూకా హరిజన మహాసభ నిన్న జరిగింది. కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించవలసినదిగా శ్రీయుతులు రుద్రరాజు రామలింగరాజు, మోకా మీరయ్యగారలు విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు ఎస్. వి. మూర్తి, జి. కృపాలిగారలు ప్రసంగించారు.

హరిజనుల అభ్యున్నతికి కాంగ్రెసు చేసిన కృషిని కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వివరించారు. పంచాయతీ రాజ్యాన్ని ఏర్పాటుచేయబోతున్నారు. సహకార వ్యవసాయ విధానం అమలులోకి వచ్చినా, వ్యవసాయ సహకార సంఘాలలోచేరి తీరాలన్న నిర్బంధమేమీ లేదన్నారు. ఇప్పటికంటే ఎక్కువ పంటలు పండించటమే సహకార వ్యవసాయ విధానం ఉద్దేశమని వివరించారు. హరిజన విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం చేసిన సహ

గృహనిర్మాణానికి టెండరునోటీసు

నెల్లూరుజిల్లా కోవూరు తా॥ అలగానిపాడుగ్రామములో నున్న అలగానిపాడు చేనేత సహకారవుత్పత్తి విక్రయ సంఘము లిమిటెడ్‌నకు "40 మంది గృహముల కాలని నిర్మించుటకు" సదరు సొసైటి ప్రెసిడెంటునారెడ్డి 25-6-59 సాయంత్రము 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. టెండరుతో కూడ ధరావత్తు మొత్తము రు. 3600/- నెల్లూరుజిల్లా కో॥ సెంట్రలు బ్యాంకులో పై సొసైటి కాతాకు చెల్లించి చలానాను జతపరచవలయును. టెండర్లు 27-6-59 న సంఘపు పాలకవర్గము వారిచే తెరవబడును. పాలకవర్గము వారికి కారణము తెలుపకయే, కొన్నగాని లేక అన్ని టెండర్లుగాని, నిరాకరించు అధికారముగలదు. టెండరు షెడ్యూలు, ప్లాను, 19-6-59 నుండి సొసైటి ఆఫీసువద్ద రు 5-10 లు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు సొసైటి ఆఫీసువద్ద తెలిసికొనవచ్చును.

(బి. సుబ్రహ్మణ్యం)
కార్యదర్శి.

ప్రకటన

కావలి కొప్పరుసుడు లేటు ఇలింద్ర ఆదిశేషయ్యశ్రేష్టి యెస్టేటు ట్రస్టీలు, ఇందుమూల తెలియజేయు నదేమనగ :— లేటు యిలింద్ర ఆదిశేషయ్యశ్రేష్టిగారు 2-6-1955 న వ్రాసియిచ్చిన ట్రస్టు డీడు ప్రకారము ఆయన కుమార్తెలకు రెండవవాడను వీరరాఘవులు, మైనరు తీగా పర్యాంతము ట్రస్టు మొత్తము, తాలూకు యాజమాన్యమును ట్రస్టుడీడు పరతులకు లోబడి మేనేజుమెంటు జరిగించవలసి యున్నది. సదరు ఆదిశేషయ్య పెద్దకుమారుడగు రామచంద్రయ్యకు సదరు ఆస్తిని పరాధీనము చేయుటకుగాని సదరు ట్రస్టు ఆస్తిపైన ఋణములు చేయుటకుగాని హక్కులేదు. సదరు రామచంద్రయ్యయొక్క చర్యలు ఏమిన్నీ, సదరు ట్రస్టీనుగాని, ట్రస్టు ప్రాపర్టీనిగాని బద్ధగించ నేరవని తెలుసుకొనేది. ఇట్లు:

యిలింద్ర ఆదిశేషయ్య, యెస్టేటు ట్రస్టీలు (1) యిలింద్ర నరసింహ శ్యామశ్రేష్టి, (2) యిలింద్ర లక్ష్మీ నారాయణకుప్త, (3) నల్లమల్లి శ్రీరంగనాయకులశ్రేష్టి, (4) యిలింద్ర విశ్వనాథమశ్రేష్టి.



శాస్త్రగ్రంథాల అనువాదం

కాళేశ్వరావు అధ్యక్షతను అకాడమీ ఏర్పాటు

హైదరాబాదు, మే 27: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతన సైన్సు, హిస్టరీలకు తెలుగు అకాడమీ ఏర్పడింది.

శాసన పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. హనుమంతరావు ఉపాధ్యక్షుడుగ వున్న ఈ అకాడమీలో రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలలో పని చేసే సైన్సు, చరిత్ర ప్రొఫెసర్లు కూడా సభ్యులు.

వీరు ప్రమాణిత శాస్త్ర గ్రంథాలను తెలుగులోనికి అనువదించుటకు పూనుకుంటారు.

ఈ అకాడమీ స్థాపనకు కాంకులెన శ్రీ కాళేశ్వరావు కేంద్ర శాస్త్ర పరిశోధన వైజ్ఞానిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీరు ఇక్కడికి వచ్చినప్పుడు మే 11 తేదీ అకాడమీ కార్యక్రమం గూర్చి వారితో చర్చించారు.

'ఎక్స్‌ప్రెస్' పత్రికల కార్మికులపై లాఠీచార్జి

మద్రాస్, మే 28: 'ఎక్స్‌ప్రెస్' పత్రికల కార్యాలయంముందు నిన్న మధ్యాహ్నం ఆ పత్రికల కార్మికులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. ముగ్గురికి కొంచెం గట్టిగానూ ఇద్దరికి లేలిక గానూ దెబ్బలు తగిలాయి. గట్టిదెబ్బలు తగిలిన వారికి ఆస్పత్రిలో చికిత్స జరిగింది.

ఈ సంఘటనకు ముందు పోలీసులు ఒక కార్మికుడు ఎవరినో దుర్భాషలాడాడనే ఆరోపణపై అతనిని నిర్బంధంలోకి తీసుకొన్నారు.

వారణాసి, మే 27: అలహాబాదు 'లీడర్', 'భారత్' పత్రికల యజమానులు (బిర్లాలు), వారణాసిలో రామప్రచురిస్తున్న 'భారత్'ను రేపటినుంచీ మూసివేస్తున్నట్లు ప్రకటించారు.

వేలము నోటీసు

మూడు వైజాగ్ నార్త్ డిస్ట్రిక్టు పోలీసు లారీలు ఎ. పి. ఎస్. 511, 512 మరియు 516 బహిరంగపు వేలములో తే 5-6-59 న విజయనగరము పోలీసు సూపరింటెండెంట్ వారిచే ఉదయము 11 గంటలకు విజయనగరము డిస్ట్రిక్టు పోలీసు ఆఫీసువద్ద అమ్మబడును. వేలము ఎక్కువ పాడినవారు, పాటలో నాల్గవ వంతు వెంటనే చెల్లించవలెను. మిగిలిన సొమ్ము ఆంధ్రప్రదేశ్ ట్రాన్సుపోర్టు కమీషనువారి ఆర్డరు అందిన తరువాత చెల్లించవలెను. వివరములు విజయనగరము రిజర్వ్ ఇన్‌స్పెక్టరువద్ద నుండి పొందవచ్చును.

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు,
వైజాగ్ నార్తు, విజయనగరము.

ఇద్దరికి మరణశిక్ష: నలుగురికి జీవితఖైదు

కుంచనపల్లి హత్యానేరంలో గుంటూరు అడిషనల్ సెషన్సుజడ్జి తీర్పు

మంగళగిరి, మే 26 :— సుమారు 5 నెలలక్రితం కుంచనపల్లిగ్రామంలో అమ్మిశెట్టి పెద్ద సుబ్బయ్య, అమ్మిశెట్టిరామయ్యలను (సోదరులు) హత్యచేసిన నేరానికి కూరపాటి గోపిరెడ్డి, కూరపాటి కనకారెడ్డిలకు మరణశిక్షను, గ్రామమునసబు చాగంటి బాపిరెడ్డి, గుదిబండ సాంబిరెడ్డి, ఆరుమళ్ళ రామిరెడ్డి, ఆరుమళ్ళ వెంకటేశ్వర్లు అనే నలుగురికి జీవితఖైదు విధిస్తూ, గుంటూరు అడిషనల్ సెషన్సుజడ్జి తీర్పు నిచ్చారు.

(స్వ. వి.)

బుచ్చిరాజుమాలపల్లి హత్యానేరం

నలుగురి అరెస్టు

ఒంగోలు, మే 26 : బుచ్చిరాజుమాలపల్లి హత్యానేరం సందర్భంలో కావలసిన పదముగురిలో నలుగురిని టంగుటూరు పోలీసులు అరెస్టుచేశారు. ఒంగోలు న్యాయశాఖ రెండవతరగతి మేజస్ట్రేట్ వద్ద ఆ నలుగుర్నీ హాజరుపెట్టగా నిర్బంధంలో ఉంచవలసినదిగా మేజస్ట్రేట్ ఉత్తరువు చేశారు. ఆ గ్రామంలో రెండు పక్షాలమధ్య తగాదా కారణంగా జరిగిన కొట్లాటలో తగిలిన దెబ్బలకు శ్రీ బొద్దు చంద్రయ్య ఇటీవల మరణించాడు.

(స్వ. వి.)

కుటుంబ భూవసతికి గరిష్ఠపరిమితి

15 శ్లాండర్డు ఎకరాలు వుండాలని సూచన

భువనేశ్వర్, మే 27 : ఒరిస్సాలో ఒక సామాన్యకుటుంబానికి వుండవలసిన భూవసతికి గరిష్ఠపరిమితి, సగటున ఎకరానికి 15 మణుగులు పంటనిచ్చే 15 శ్లాండర్డు ఎకరాలెవుండాలని ప్రజా సోషలిస్టుపార్టీ ఉత్కళశాఖ కార్యవర్గం కోరింది.

శాసనసభ క్రిందటి సమావేశంలో ప్రభుత్వం ప్రతిపాదించిన భూసంస్కరణల బిల్లులో ఈ గరిష్ఠపరిమితి 33 శ్లాండర్డు ఎకరాలైవుండాలని వున్నది.

ఆంధ్రాబ్యాంకు ఉద్యోగి హత్యానేరం

పాతపరిచయస్తులు మరో ఇద్దరి సాక్ష్యం

మద్రాసు, మే 27 : ఆంధ్రాబ్యాంకు ఉద్యోగి హత్యానేరం రెండవ రాజధాని మాజిస్ట్రేటు కోర్టులో విజయకుమార్ అనే వాడిపై జరుగుతున్న విచారణ సందర్భమున ఇవ్వాళ్టి అజిత్ సింగ్, మరో ఇద్దరు సాక్ష్యం ఇచ్చారు.

కోడంబాకంలో కాగితాల పువ్వుల దుకాణదారు అయిన అజిత్ సింగ్ ఇల్లా చెప్పాడు : "ఈ కేసులో ముద్దాయి అయిన యోగిని 1954 నుండి ఎరుగున్నాను. తరచు యోగి మా దుకాణానికి వచ్చేవాడు. 1956 లో బొంబాయి వెళ్ళి 1957 లో తిరిగి వచ్చినతరువాతి 2½ మాసాలు అతను మా దుకాణంలో వున్నాడు. తరువాత పులియూరీ లోని నారాయణస్వామి ఇంటికి మారాడు. స్టూడియోలకు ఎక్స్ట్రాలనుసప్లయి చేసే ఈ యోగి స్టూడియోలకు మా పాపును తన చిరునామాగా ఇచ్చాడు. యోగి కోసం నారాయణస్వామి వస్తూంటే వాడు. 1958 నవంబరు 14 కు 6 నెలల ముందు యోగి మాకు విజయకుమార్‌ను పరిచయం చేశాడు. 14 వ తేదీన దుకాణం తెరవటానికి వచ్చే సరికి యోగి, విజయకుమార్‌లు వచ్చివున్నారు. తరువాత నారాయణస్వామితోకలిసి వెళ్ళారు. మధ్యాహ్నం 2 గంటలకు విజయకుమార్ తిరిగివచ్చాడు. అప్పుడు అతని వంటిమీద పాంటు లేదు. షేడీతో వున్నాడు. నల్లచొక్కా వుంది. దానిమీద నెత్తురుమరకలు కనబడ్డాయి. ఈరూపం ఏమిటని అడుగగా దెబ్బలాట జరిగిందని, తరువాతవచ్చి వివరాలు చెపుతానన్నాడు. ఒక నల్ల సాంటు తీసుకొని వెళ్ళిపోయాడు. ఆతరువాత మళ్ళా తిరిగిరాలేదు. సాయంత్రం ఒక ఆటోరిక్షాలో నారాయణస్వామి వచ్చాడు. విజయకుమార్ యోగి వచ్చారాఅని అడిగాడు. విజయకుమార్ మధ్యాహ్నం వచ్చివెళ్లాడని చెప్పాను."

నెత్తురుమరకలు వున్న గుడ్డలను విజయకుమార్ ఆరోజున వేసుకున్నవే నని అజిత్ సింగ్ ధృవపర్చాడు.

జార్జిటౌన్‌లో ఆహారధాన్యాల బ్రోకరు ప్రాణ్‌లాల్ ఇల్లా చెప్పాడు: "మింట్ స్ట్రీటులో కిల్లీదుకాణంవద్ద విజయకుమార్ కలుస్తూవుండేవాడు. అతని సహాయంతో నాహీనీ స్టూడియోలో ఒక హిందీచిత్రంలో నటించాను. నవంబరు 14 తేదీన విజయకుమార్ మరో ఇద్దరితోకలిసి వచ్చాడు. ఆంధ్రాబ్యాంకుమీద ముందుతేదీ వేసి నారాయణస్వామి ఇచ్చిన చెక్కును చూపించి రు 40 లు ఇవ్వమని అడిగాడు. ఆ రు 40 లు ఇప్పించే ఏర్పాటు చేశాను. చెప్పినట్లుగ డబ్బు ఇచ్చి చెక్కు తీసుకొని వెళ్ళేందుకు మళ్లా రాలేదు. నవంబరు 20 న నన్ను పరీక్షించిన పోలీసులకు చెక్కును అప్పగించాను!

పొన్నలూరి బ్రదర్సు వానుడ్రైవరు కోటయ్య నవంబరు 14 తేదీన సూర్యనారాయణను, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు బంట్రోతు కేశవన్‌ను జార్జిటవున్‌లోని ఆంధ్రాబ్యాంకుకు తీసుకొనివెళ్లినట్లు చెప్పాడు.

"నేను హైకోర్టుకు ఎదురుగ వానును నిలిపాను. తిరువాత సూర్యనారాయణవచ్చి నన్ను వెళ్లిపొమ్మనమని తాను నారాయణస్వామి కోర్టులో వస్తానని చెప్పాడు. సూర్యనారాయణను నల్లవాక్స్ హాలుకాయ వెనుక సీటులో కూర్చోవటం చూచాను."

ఆంధ్రాబ్యాంకు బంట్రోతు పెరుమాళ్లుతానురిజర్వుబ్యాంకుకు వెళ్లేటప్పుడు బ్యాంకుముందు సూర్యనారాయణను చూచానని, మళ్లా తిరిగి వచ్చేటప్పటికి లేడనీ చెప్పాడు.

విచారణ మరల 29 తేదీన జరుగుతుంది.

హిందూమత ధర్మాదాయముల పరిపాలనశాఖ కమిషనరు

వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

నోటీసు అప్లికేషన్ నెం. 10/59 Jdl తేది 11-5-59.

హిందూమత ధర్మాదాయముల 1951 సం॥ 19 వ చట్టంలోని సెక్షన్ 35 (1) నిబంధనల ప్రకారము నోటీసు :

తూర్పుగోదావరిజిల్లా, అమలాపురంతాలూకా, ముక్కామల గ్రామం, శ్రీ రాఘుపేశ్వరస్వామి దేవస్థానము ట్రస్టీ, దేవస్థానమునకు చెందిన యీ క్రింద వివరముగా తెలియపర్చిన సర్వే నెం. 52/3 యందు 1.00 భూమిని ముక్కామల గ్రామంలో బచ్చు శ్రీరామచంద్రమూర్తికి చెందిన సర్వే నెం. 21 పల్లం య-2.00 లతో మార్పుచేయుటకు ఉద్దేశ్యాలు కోరియున్నారు. గాన, యీ విషయములో యెవరికైన యెట్టి ఆసక్తిగాని కలిగియుంటున్నచో అట్టి వారు తమకుగల ఆక్షేపణలు లేక సలహాలు వ్రాతమూలకముగా 11-6-59 తేదీన లేక అంతకుముందుగా చేరునట్లు పంపగోరడమైనది.

షెడ్యూలు

(ఎ) పైభూముల విషయంలో చేయదలచినవ్యవహారం : భూములమారకం.

(బి) పై వ్యవహారమునకు చెందిన ఆస్తుల సరియైన వివరణలు : భూములెవ యెడల సర్వే నెం., విస్తీర్ణం హద్దులున్ను, మద్రాసు సీటులోను, మునిసిపాలిటీలు పగైరాలలోనున్న యెడల వారు నెంబరు, డోర్ నెంబరు, తెలుపవలెను.

భూమి స్వంతదారు	సర్వే నెం.	విస్తీర్ణం	భూమి తరహా	గ్రామం, తాలూకా జిల్లా.
1. శ్రీ రాఘుపేశ్వరస్వామి దేవస్థానం ముక్కామల	52/3	ఎ 1-00	పల్లం	ముక్కామల అమలాపురం తూ॥గో॥ జిల్లా.
2. శ్రీబచ్చుశ్రీరామచంద్రమూర్తి	21	2-00	,,	,,

(సి) పై వ్యవహారమునకు చెందిన భూమిపై యెట్టి తాకట్టులు తనఖాలు వున్నవా?—లేవు.

కమిషనరు.

ఆకాశవాణి

శనివారం, మే 30.

హైదరాబాదు (ఎ)

(40.5.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమవివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 విజయవాడలో 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా 8-03 బాలానందం.

మ॥ 12-30 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1 కా. కార్యక్రమం 1-30 లలిత సంగీతం 1-50 తె. వా. 2 వయోలిన్ : నిలయ విద్వాంసుడు 2-10 ఉ. వా. 2-20 పిల్లల కార్యక్రమం (విజయవాడనుండి రిలే)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7 తె. వా. 7-10 ఉర్దూ పద్యపఠనం 7-30 ఉర్దూ ప్రసంగం 7-40 వార్తా సమీక్ష (ఉర్దూ) 7-10 క్రోతల ఉత్తరాలకు జవాబులు 8 రాష్ట్రాభివృద్ధి గోష్ఠి 8-15 ఎల్. రాయన్న : క్లారినెట్ 8-30 రేడియో వార్తా చిత్రం 8-40 విరామసంగీతం 8-45 సుగమ సంగీత 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 అ. భా. సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండిరిలే) 11 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె, 2-10 వయోలిన్: నిలయవిద్వాంసుడు, 2-20 ఎవలె.

(60.14 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె, 6-15 గ్రా. కార్యక్రమం, 7-00 తె. వా. 7-15 గ్రా. కార్యక్రమం, 7-30 ఎ వలె, 7-40 లలిత్ సంగీత, 7-50 ఎ వలె, 9-15 హాస్య వల్లరి, 9-30 ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని 7 తె వా 7-15 చెడిమెళ్ల వెంకటమాలతి వీణ 7-45 సంగీత శిక్షణ 8 ఆం వా 8-15 హిందీ వా.

మ॥ 12-30 వనితావాణి 1 కా.. కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే) 1-30 లలితసంగీతం 1-40 తెవా 1-50 రేడియో రికార్డులు 2-20 బొమ్మరిల్లు 3 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా 6-15 గ్రా కార్యక్రమం 7 తె వా 7-15 గ్రా కార్యక్రమం 7-30 నా మలయాపర్యటనం: ఎ. సి. సుబ్బారెడ్డి ప్రసంగం 7-40 ఫిల్మ్ సంగీత్ 8 (హైదరాబాదునుండి రిలే) 8-15 హిందీ నాటిక రచన: కర్ణరాజేశ్వరరావు 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 చెడిమళ్ళ వెంకటమాలతి: వీణ 9 ఆం వా 9-15 హాస్య వల్లరి: హైదరాబాదునుండి రిలే 9-30 అ. భా. సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే) 11 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(619.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుది ప్పాడలగళి 7-10 నేటికార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తె. వా. 7-30 వి. ఆర్. రామలింగం 8 మధురగీతం.

మ॥ 1 పిల్లలకు 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తె. వా. 2-10 వీణ, గోటువాద్యం: నిలయవిద్వాంసులు 2-30 కమలా గోఖలే.

సా॥ 5-30 లక్ష్మీసూర్యనారాయణన్ 6-05 ప్రాంతీయ శేయిదీగళ్ 6-15 గ్రామసిగప్పిగళ్ (తిరుచ్చినుండి రిలే) 7-15 తె. వా. 7-30 ఎస్. లక్ష్మీ సుబ్రహ్మణ్యం 8 ఆర్. వద్మ: వీణ 8-30 ఢిల్లీ నుండి రిలే 8-40 వాద్య సంగీతం 8 45 క్లారినెట్, ముఖవీణ: నిలయవిద్వాంసులు 9 సంగీతామృతం 9-15 లలిత సంగీతం 9-30 అ. భా. సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 11 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 6-55 ఎ వలె 7 తె. వా. 7-15 వాద్యగోష్ఠి 7-10 ఎ వలె 8 ఆం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 1 కదంబం 1-30 ఆం. వా. 1.40 గీతమంజరి 1-50 తె. వా, 2 లలిత సంగీతం 2-10 "ముత్తుకువియళ్" పిల్లలకు (తమిళం)

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6 ఆం. వా. 6-05 ఎ వలె 6-15 సి. సుబ్రహ్మణ్యంపిళ్ళై : వయోలిన్ 7 తె. వా. 7-15 సంగీతమాల 7-30 వల్లి తిరుమనం (తమిళం) నాటిక 8 ఎ వలె 8-30 పి. ఎస్. నారాయణస్వామి 9 ఆం. వా. 9-15 ఆంగ్ల ప్రసంగం 9-25 వాద్య సంగీతం 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, మే 27 :

నాలెవాయిదా ధరలు ఈవేళ ఇలా ఉన్నవి :

ప్రారంభ ధర	34.72
ముగింపు ధర	34.79

బొంబాయి మార్కెట్

బొంబాయి, మే 28:

కండి రకి	రు. 196 5-0
బంగారం రకి	రు. 128 2-0
సవరన్	రు. 78-0-0

మార్కెట్ ధరలు :

హైదరాబాదు

హైదరాబాదు, మే 28 :

(శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యం	కొ. 66/74. పా 74/84
2 గోదుబియ్యం	58.25
3 అక్కుళ్ళబియ్యం	61.00/62.50
4 19 నంబరు బియ్యం	57.62/60.50
5 గొట్టెబియ్యం	51.00/52.00
6 నెం. 24 బియ్యం	
7 ఎస్. కె. ఇ. బియ్యం	
8 పసుము	
9 కె. 12 బియ్యం	
10 ఢిల్లీ భోగాలు బియ్యం	
11 తెల్లజొన్నలు	42/46.25
12 చవపాతిజొన్నలు	34.31/35
13 పచ్చజొన్నలు	34/34.50
14 పసుపు	81/88
15 కందులు	68.00/68.50
16 ఎర్రకందులు చిన్నవి	54.00/60.00
17 పెసలు	50.31/60.00
18 మినుములు	58/59
20 శనగలు	47.62/48.00
21 ఉలవలు	37.50
22 తెల్లము	66/71
23 మిర్చి	200/224
24 చింతపండు	110/138
25 ఉల్లిగడ్డ	13/15.25
26 గోధుమలు	74/80
27 ఎఱ్ఱగోధుమలు	65
28 మక్క గోధుమలు	67/68
29 కుసుమలు	58/60
30 నువ్వులు	85/105
31 ఇలాతిపలుకు చిన్నది	42
32 ఇలాతిపలుకు పెద్దది	98/100
33 ఆముదాలు	66/67
34 పత్తిగింజలు	41
35 నూనె 12 శేర్లు	18.88
36 పెద్దకందిపప్పు	90/92
37 చిన్నకందిపప్పు	82/85
38 మినప్పప్పు	75/76
39 పెసరపప్పు	09
40 శనగపప్పు	59/60
41 సీరశనగపప్పు	70/80
42 లంకపప్పు	123.25/131.75
43 ఫనియాలు	138.75/142.50
44 ఇలాతికాయ	70

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, మే 28 :

పసరను (చిల్లరధర)	రు. 80-8-0
పెట్లా బంగారం తులం	125-12-0
నూనా బంగారం	రు. 123-8-0
వెండిదిమ్మెలు రెడీ (100తు)	199-0-0
వెండి చిల్లరధర (తులం)	2-0-6

ఆముదం

500 తిరుపత్తూరు	335

చక్కెర

(2 హం)

పారిస్ 'N'	113-114
కలకత్తా	116.12

వేరుశనగ నూనె

(500 పౌనుల బారువ 1 కి)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

ఎక్స్‌పెల్లర్ 3% యస్. యస్. ఎ. రెడీ	రూ. 373

(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాలపన్నుతో సహా)

వేరుశనగపప్పు

(531 పౌనుల బారువ 1-కి)

(ఎండకొలపు వేరుశనగపంట)

సుపీరియల్	రు. 189-190
బోల్డు	184-185

కొబ్బరినూనె

(87½ పౌనుల డబ్బా 1-కి)

క్విలన్ యం. యస్.	రూ 40.00
ఆరోస్	రూ 39.00
రాజా	రూ 39.00

అమ్మకమునకు సిద్ధము

మేలైన క్యాంప్ ఫర్నిచరు. యంత్రసహాయంలో దిట్టంగా తయారైన క్యాంపు మడత మంచాలు, క్యాంపు మడత కుర్చీలు క్యాంపులకు ఇతర వాడుకలకు చాలా సౌకర్యమైనవి. కేటలాగుకు చిరునామా.

కే. హనుమయ్య & కం॥ (రిజి)
నర్సరావుపేట (పోస్టు), ఆంధ్ర

సివిల్ ఇంజనీరింగ్ కాలేజి
మచిలీపట్నం
ఎ. ఎం. ఐ. ఇ. పరీక్షలు

గవర్నమెంటుచే బి. ఇ. డిగ్రికు సమానముగా రికగ్నయిజు కౌబడిన ఎ. ఎం. ఐ. ఇ. స్టూడెంట్ షిప్, సెక్షన్ ఎ. బి. పరీక్షలకు శ్రేష్ఠమైన కోర్సులు పదిహేనుగురు అరిహేరిన ఇంజనీర్ల, ప్రొఫెసర్లచే నడపబడుచున్నవి. పి. యు. సి. ఇంటర్ (లేక సమానార్హత) బి. ఎ. లేక బి. ఎస్. సి. వారికి 4, 3, 2 సం॥ లు. 17-6-59 నుండి ప్రారంభము. ప్రాస్పెక్టసు, అప్లికేషన్ ఫారం ఒక రూ. 1.

ఎన్. టి. జ్ఞానప్రకాశం,
ఎం. ఇ. ఎ. ఎం. ఐ. ఇ.
ప్రిన్సిపాల్.

కాలేజి ఆఫ్ ఇంజనిరింగ్
అమరావతిరోడ్డు, గుంటూరు - ఆంధ్రప్రదేశ్

కేంద్రప్రభుత్వమునచే B. E. or B. Sc. (Engg.) డిగ్రీలకు సమానముగా కిగ్నయిజ్ కౌబడిన A. M. I. E. పరీక్షలకు అనుభవము, గొప్ప విద్యార్హతి కలిగిన ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, లెక్చరర్లచే, Inter, First year B. Sc. 3 year Degree Course, B. A., B. Sc. విద్యార్థులకు మూడు సంవత్సరముల కోర్సు (Inter or Pre- University M. P. C. తో ప్యాసైనవుండాలి.) Pre - University మేథమాటిక్సు, ఫిజికల్ సైన్సుతో ప్యాసైనవారికి 4 సంవత్సరముల కోర్సు. Apprentice, Practical ట్రైనింగ్ తో. ప్రాస్పెక్టస్, అడ్మిషన్ ఫారమునకు రు 1/- మనియార్డరు పంపవలెను.

తాతినేని సూర్యనారాయణరావు.
C. E., A. M. I. E. (India), ప్రిన్సిపాల్.

ప్రతి ఇంటికి ఒక ఫ్యాన్



ఓరియెంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
6 హెచ్ టీబీ లేన్, కలకత్తా-11

ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు :
హిందూస్థాన్ డీలర్స్ లిమిటెడ్ కెంపగౌడ రోడ్, బెంగుళూరు-9. ఫోన్: 70272 తంతి 'DEALHIND'
కేరళ, మద్రాసు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు :
ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్సు లీకోర్సు బిల్డింగ్, 26, ఎల్లుబాలు చెట్టివీధి, మద్రాసు-1. తంతి : 'ORDIST'

సౌందర్యవతులైన
స్త్రీలందరకు
రోజూ వాడినచో సొగసైన కేశములను ఇంకా
ఆకర్షణీయముగా చేసుకొనగలరని వారికి తెలియును.
స్వస్తిక్ పర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్
బొంబాయి.

భారత్ కృషిక్ సమాజ్
ప్రకటన
భారత్ వ్యవసాయ ప్రదర్శని
(WORLD AGRICULTURE FAIR)
1959 డిసెంబరు 11 వ తేదీ నుండి
1960 ఫిబ్రవరి 14 వ తేదీ వరకు
ఎగ్జిబిషన్ గ్రౌండ్, మదురరోడ్, న్యూఢిల్లీ
WAP—1635

శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ
కళాశాల, నరసరావుపేట

కాలేజి 1959 జూన్ 22 వ తేదీన తిరిగి తెరువబడును. ఈ క్రింద కోర్సులకు విద్యార్థులు 11 వ జూన్ నుండి చేర్చుకొనబడును.

1. ప్రీ-యూనివర్సిటీ కోర్సు : లాజిక్, ఎగ్రికల్చర్, డొమెస్టిక్ సైన్సు మొదలగు అన్ని గ్రూపులు కలవు.

2. మూడు యేండ్ల డిగ్రీ కోర్సులు : బి. యస్. సి; బి. ఏ; బి. కాం;

ప్రతి క్లాసులు 7 వ జులైనుండి ప్రారంభించబడును. పూర్తి వివరములు, దరఖాస్తు ఫారములకు ఒక రూపాయి ఎం. ఓ. ద్వారా కాని క్రాసుచేయబడని పోస్టలు ఆర్డరుగాగాని పెట్టించవలెను.

ప్రిన్సిపాల్.

వ్యవసాయం నమూనాల కనీస వేతనాల సంపుటం

హైదరాబాదు, మే 26: కొన్ని ప్రాంతాలలో వ్యవసాయం పనుల వేతనాల కనీస రేట్లపుని పరిశీలనుగురించి, ఆ చట్టాన్ని రాష్ట్రంలోని యితర ప్రాంతాలకు విస్తరింపచేయడం గురించి పరిశీలించుటకై ప్రభుత్వం నియమించిన కమిటీ వ్యవసాయంలో వేతనాలవ్యవస్థ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించుటకు ఆంధ్రజిల్లాలలో 1959 జూనులో పర్యటిస్తుంది. ఈ కమిటీవారు జూన్ 7 సాయంకాలం 4 గంటలకు హైదరాబాదు నుంచి బయలుదేరి పోంపేట వెళతారు. అక్కడి నుంచి బుడారిపింగు, వాల్తేరు, విశాఖపట్నం, పార్వతీపురం, తణుకు, విజయవాడ, నందిగామ, భద్రాచలం, వెంకటాపురం వెళ్ళి మళ్లీ జూను 17 ఉదయానికి హైదరాబాదు వస్తారు.

క్రీడారంగం

ఫైనల్‌కు అమలాపురం, హైదరాబాద్ జట్లు చేరిక

శ్రీ నిడదవోలు వెంకటరామయ్య మెమోరియల్ బాస్కెట్‌బాల్ టూర్నమెంటు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

తణుకు, మే 25: ఆంధ్ర అమెచ్యూర్ సంఘం నిర్వహిస్తున్న శ్రీ నిడదవోలు వెంకటరామయ్య మెమోరియల్ బాస్కెట్ బాల్ టూర్నమెంటు ఫైనల్‌లో హైదరాబాదు బాస్కెట్ బాల్ సంఘం జట్టు, అమలాపురం చక్రపాణి మెమోరియల్ 'బి' జట్టు ప్రవేశించినవి.

ఇక్కడి బహుళార్థ సాధక పాఠశాల మైదానంలో నేటి ఉదయం సెమీఫైనల్ రౌండులో జరిగిన పోటీల ఫలితాలు ఇలా ఉన్నవి:

హైదరాబాదు బాస్కెట్‌బాల్ సంఘం జట్టు 73-46 పాయింట్లతో తణుకు ఆంధ్ర అమెచ్యూర్స్; అమలాపురం చక్రపాణి మెమోరియల్ 'బి' జట్టు 53 26 పాయింట్లతో ఏలూరు బాస్కెట్‌బాల్ సంఘం జట్టును ఓడించారు.

తొలి రౌండ్సులో జరిగిన పోటీల ఫలితాలు ఈ దిగువ పేర్కొన్న విధంగా ఉన్నవి: మే 23 వ తేదీ సాయంకాలం—ఏలూరు బాస్కెట్ బాల్ సంఘం జట్టు 28-24 పాయింట్లతో రాజమండ్రి బాస్కెట్ బాల్ జట్టును; అంబాజీపేట జాలీ ఫ్రెండ్స్ 72-25 పాయింట్లతో గుంటూరు బ్లూస్ సంఘాన్ని; తణుకు ఆంధ్ర అమెచ్యూర్స్ 'ఎ' జట్టు 28-25 పాయింట్లతో అమలాపురం ఎస్. కె. ఆర్. క్లబ్‌ను ఓడించారు.

మే 24 వ తేదీ—అమలాపురం చక్రపాణి మెమోరియల్ 'బి' జట్టు 47-24 పాయింట్లతో హైదరాబాదు వై. ఎమ్. సి. జట్టును; హైదరాబాదు బాస్కెట్ బాల్ సంఘం 86-20 పాయింట్లతో తణుకు ఆంధ్ర అమెచ్యూర్స్ 'బి'ని; ఏలూరు బాస్కెట్‌బాల్ సంఘం జట్టు 35-13 పాయింట్లతో తణుకు ఫ్రెండ్స్ యూనియన్‌ను ఓడించారు.

ఆక్స్‌ఫర్డ్‌తో భారతజట్టు క్రికెట్‌పోటి ప్రారంభం

ఆక్స్‌ఫర్డ్, మే 27: ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో నేడు ఇక్కడ ప్రారంభమైన మూడురోజుల క్రికెట్ పోటీలో ఈ సాయంకాలం ఆటముగిసే సరికి భారతజట్టుదే పైచేయిగావున్నది. ఆక్స్‌ఫర్డ్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 172 పరుగులకు అవుటు అయ్యారు. ఆట ముగిసేసరికి భారతజట్టు రెండు వికెట్ల నష్టానికి 161 పరుగులు చేశారు.

ఆక్స్‌ఫర్డ్ ఇన్నింగ్సులో ఓపెనింగ్ బాట్స్‌మన్ స్మిత్, గ్రీన్ మొదటి వికెట్‌కు 107 పరుగులు చేశారు. తరువాతి సుభాష్‌గుప్తే, దందూబోర్డే చాలా సమర్థంగా బౌల్ చేసి ఆక్స్‌ఫర్డ్ బాట్స్‌మన్‌ను అవలీలగా అవుటు చేశారు. గుప్తే 84 పరుగులకు నాలుగు వికెట్లు, బోర్డే అయిదుపరుగులకు మూడు వికెట్లు తీసుకొన్నారు.

భారతజట్టు ఇన్నింగ్సులో పంకజ్ రాయ్ (63 నాట్ అవుటు), మన్‌జ్రేకర్ (57 నాట్ అవుటు) చాలా సమర్థంగా బాట్ చేశారు.

స్కోరువివరాలు: ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం మొదటిఇన్నింగ్సు-స్మిత్ 48, గ్రీన్ 47, అబ్బాస్ అలీబేగ్ 10, జోషెట్ 0, బర్కి 31, ఫ్రై 20, డైసన్ 1, ప్యాకాడ్ 1, సేయర్ 0, రిసెల్ (రన్ అవుటు) 0, పిఫిట్ (నాట్ అవుటు) 0, ఎక్స్‌ట్రా 14 మొత్తం 172.

బౌలింగు వివరాలు:

సుకేంద్రనాథ్	11-5-19-0
ఉమ్రిగార్	5-1-11-0
గుప్తే	29.5-5-84-4
ముద్దయ్య	12-4-31-1
పడ్కర్ణి	10-6-8-1
బోర్డే	7-5-5-3

భారతజట్టు మొదటి ఇన్నింగ్సు—రాయ్ (నాట్ అవుటు) 63, కంట్రాక్టర్ 15, ఉమ్రిగార్ 26, మన్‌జ్రేకర్ (నాట్ అవుటు) 57, ఎక్స్‌ట్రా 0. మొత్తం రెండు వికెట్లకు 161.

ఆంధ్రప్రదేశ్ ఓటమి

త్రివేంద్రం, మే 27: ఇక్కడ సాగుతున్న మూడవ అఖిలభారత అంతర్ రాష్ట్ర జూనియర్స్ టెన్నిస్ టూర్నమెంటులో నేడు కేరళజట్టు 5-0 స్కోరుతో ఆంధ్రప్రదేశ్‌ను; బొంబాయి జట్టు 4-1 స్కోరుతో మైసూరును ఓడించారు.

ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్ పోటీలుకూడా ప్రారంభమైనవి.

మనలి చాలెంజి కప్ ఫుట్‌బాల్

మద్రాసు, మే 28: సోవల్ సర్వీస్-సొసైటి నిర్వహిస్తున్న మనలి చాలెంజి కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గత సాయంకాలం ఎమ్. యు. సి. మైదానంలో నేతాజీ స్పోర్ట్సు క్లబ్ జట్టుకు, ఆవడిస్పెషల్ ఆర్మ్డ్ పోలీసు జట్టుకు జరిగిన పోటీ డ్రా అయినది.

ఉభయపక్షాలవారు గోలుచేయలేదు.

చతురంగం
విద్యార్థుల జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలు

మద్రాసు, మే 28: ఇక్కడి వివేకానంద కళాశాలలో గత సాయంకాలం విద్యార్థుల ప్రథమజాతీయ చతురంగం ఛాంపియన్‌షిప్ పోటీలకు శ్రీ జి. నరసింహన్ ప్రారంభోత్సవం జరిపారు. ఈపోటీలలో వివిధ రాష్ట్రాల తరపున పాల్గొనడానికి వచ్చిన ఆటగాళ్ళను మద్రాసురాష్ట్ర చతురంగం సంఘం కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. సుబ్బరాయన్ శ్రీ నరసింహన్‌కు పరిచయం చేశారు.

ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన సభకు అఖిలభారత చతురంగం సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకట సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. హైదరాబాదు చతురంగం సంఘం కార్యదర్శి శ్రీ బాపిరాజు ప్రార్థన చేశారు. ప్రథమ ప్రపంచ విద్యార్థుల చతురంగం ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత ప్రతినిధిగా పాల్గొన్న శ్రీ కె. గంగయ్య ప్రసంగిస్తూ తన అనుభవాలను వివరించారు.

భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, భారత సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులు పంపిన సందేశాలను భారతీసమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. కె. నరసింహన్ చదివారు. శ్రీ టి. మూర్తి వందనసమర్పణ చేశారు.

ఈ పోటీలలో పాల్గొంటున్నవారిలో ప్రముఖులు ఆంధ్ర ఛాంపియన్. డి. వి. రంగారావు, అఖిలభారత కరస్పాండెన్స్ ఛాంపియన్. ఎస్. డి. పఖాల్కర్ (బొంబాయి), మద్రాసు ప్రతినిధి ఎమ్. అరన్.

ఈ పోటీలలో మొదటి నాలుగు నాలు ఆక్రమించే వారిని లెనిన్‌గ్రాడ్‌లో జరుగనున్న ప్రపంచ విద్యార్థుల ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనడానికి పంపుతారు.

విజయవాడలో క్రికెట్ పోటీలు

విజయవాడ, మే 25: ఆంధ్ర జింఖానా క్లబ్ మైదానంలో నిన్న విజయా క్రికెట్ క్లబ్ 'ఎ' జట్టుకు, న్యూ రిక్రియేషన్ క్రికెట్ క్లబ్ జట్టుకు జరిగిన క్రికెట్ పోటీ డ్రా అయినది. విజయా తరపున భుజంగరావు బాటింగులోను, బౌలింగులోను కూడా సమానమైన ప్రతిభ ప్రదర్శించారు. న్యూ రిక్రియేషన్ క్లబ్ ఆటగాళ్ళలో రామకృష్ణ సమర్థులుగా బాట్ చేసి అవుటుకాకుండా 50 పరుగులు చేశారు.

స్కోరువివరాలు: విజయ క్రికెట్ క్లబ్ 'ఎ' జట్టు—ఎనిమిది వికెట్లకు 119 పరుగులు చేసి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు. (భుజంగరావు 32, మహాబలేశ్వరరావు 27; కాశీ విశ్వనాథం 20 పరుగులకు 2, ఎ. మూర్తి 25 పరుగులకు 2).

న్యూ రిక్రియేషన్ క్రికెట్ క్లబ్—6 వికెట్లకు 84 (రామకృష్ణ 50 నాట్ అవుటు, కె. ఆర్. కె. మూర్తి 8 నాట్ అవుటు; భుజంగరావు 18 పరుగులకు 3)

హైదరాబాదుజట్టుగెలుపు

విశాఖపట్టణం, మే 28: ఫెండ్స్ లీగ్ నిర్వహిస్తున్న శ్రీ గాంధి నరసింగరావు మెమోరియల్ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గత సాయంకాలం హైదరాబాద్ ఆర్సెనల్స్ జట్టు 3-4 గోల్సులో ఎర్నాకులం ఫ్లయింగ్ ఆరోస్ జట్టును ఓడించారు. ఆట చాలా వేగంగా సాగినది.

నిన్న విశాఖపట్టణం పోలీసుజట్టుకు, బిట్రగుంట జాలీఫ్రెండ్స్ జట్టుకు జరిగిన రెండవ పోటీ డ్రా అయింది. ఉభయపక్షాలవారు గోలు చేయలేదు.

(వ్య. వి.)

కావలెను

చిత్రరంజన్ ఎంటర్ ప్రైజెస్ (రిజిస్టర్డ్) రాజోళ్ళపల్లి, హైదరాబాద్ వారికి ఖాయపుకాకింగ్ ఇన్స్పెక్టర్లు రు.100 + 40 + టిఏ పైకావాలి. డిపాజిట్ కలదు. ఫారం, రూల్సుకు రు.3 M.O.పంపాలి.

యస్.కె.పి. హైస్కూలు, దోను
కావలయును

1. ఒక లెక్కలు టీచరు-పూర్తి అర్హత. B, Ed; B. T. లేక L. T.
2. ఒక డ్రాయింగుటీచరు-హయ్యర్ డ్రాయింగు-టి. టి. సి. తో
3. ఇద్దరుజూనియర్ తెలుగుపండితులు
4. ఒక డ్రిల్లు మాస్టరు (లోయర్ గ్రేడు.)

గవర్నమెంటు రేట్లప్రకారము జీతము, అలవెన్సు. దరఖాస్తులు 1-6-59 లోపల పంపవలయును. దరఖాస్తు కాపీ జిల్లా విద్యాధికారి, ఆదోనికి కూడా పంపవలయును.

ప్రకటన

ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంతబాగ్యతపై విక్రయించుటకు ఈ క్రిందివారిని ఆయా ఊళ్లలో న్యూస్ వెండర్లుగా నియమించినాము.

ఊరు	జిల్లా	పేరు
సింహాద్రిపురం	కడప	శ్రీ వి. శివన్నారాయణ రెడ్డి
నందలూరు	"	శ్రీ మేక్ లైసిడ్ బాస్టాన్
బద్వేల్	"	శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

అమర్ కోస్
శక్తికి, పుష్టికి
అమర్ చంద్ కోచంద్

ఓడియన్ - మద్రాసు

ప్రతిదినము సా॥ 6, రాత్రి 9-15కున్నూ రాబోవుశుక్రవారం ఉ॥10 గంటలకున్నూ

గొప్ప 26 వ వారం

కనుపటి కొద్ది దినములే!

నేజే చూడండి ... కదలవద్దు

సినిరామా మెమొల్ నిర్మించిన

ది టాక్ కమాండ్‌మెంట్స్

విస్టావిజన్ మరియు టెక్నికలర్‌లో

ఒక పౌరాణిక చిత్రం

HALL MARK OF QUALITY
Ajanta
MEN'S WEARS

కమీజులు.
బుష్ కమీజులు.
పంట్లాములు.
పైజామాలు.
సూట్లు వగయిరాలు

అజంతా వేర్సు ప్రయివేటు లిమిటెడ్
పాలీ దర్వాజా, సరస్‌పూర్, అహ్మదాబాద్

ఆంధ్రలో విజయావారి విడుదల

హీరా-మోతీ
(HEERA MOTI)

అను జోడెద్దుల కథ

* నిరూప్‌రాయ్ * బలరాజ్ సహానీ * సుభాఖోటీ
* అసింకుమార్ * బేబీనాజ్

సంగీతం: రోషన్ | దర్శకత్వం: ప్రవీణ్ దేశాయ్

త్వరలో విడుదల

వైజాగ్: సరస్వతీ పిక్చర్ పేలస్
గుంటూరు: సరస్వతీ పిక్చర్ పేలస్
విజయవాడ: సరస్వతి
హైదరాబాదు: అశోక్
సికింద్రాబాదు: మనోహర్

PRASADS

"నేటినుండి ఆంధ్రదేశమంతటా విడుదల"

శ్రీనివాస మహల్, శ్రీరామా టాకీస్, విజయవాడయందు యేకకాలములో విడుదల

ఆంధ్ర ప్రదేశమంతటా
3 వ వారము



సవస్తిశ్రీ వారి
రేచుక్క పగటిచుక్క
డైరెక్షన్... కె. కామేశ్వరరావు బి.ఎ.
కెమెరా... ఎం.ఎ.రెహమాన్
విజయ రిలీజ్...
నిర్మాత... నందమూరి త్రివిక్రమరావు

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press (& 7 Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.